ANDHRA JYOTI. VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephone: 74212, 74343

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి", పో.బా. నెం. 712, విజయవాడ-10

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122923

చిట్టి చిట్టి బిస్కట్లు చిట్టి పాపలకు ముచ్చట్లు
కారవెల్లి సాల్టు బిస్కట్లు కరకరలాడే బిస్కట్లు
ampro
ఆంప్రో వారి చిట్టీచిట్టీ
నూతన సృష్టిలోనే యున్నది
బాలలకు మంచి పుష్టి
AMPRO FOOD PRODUCTS, Hyderabad-39

సంపుటి 13 :: సంచిక 241 | విజయవాడ, మార్చి 12, 1[illegible] సోమవారం | 6 పేజీలు :: 18 పైసలు (Inclusive of Excise Duty)

"రాష్ట్ర విభజనపై కొలది నెలలలో రిఫరెండం"

కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ శర్మ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ హైదరాబాద్ పత్రికాగోష్ఠిలో శ్రీ బి. వి. ఆశాభావం

ఆంధ్ర ప్రయోజనాలు దెబ్బతినబోవని కేంద్ర నాయకులు హామీ ఇచ్చినట్టు శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 11— ఢిల్లీలో వారం రోజులపాటు ప్రధానితో సహా పలువురు కేంద్ర నాయకులతో చర్చలు జరిపి ఈరోజు ఉదయమే ఇక్కడికి తిరిగి వచ్చిన ప్రత్యేకాంధ్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పత్రికలవారితో మాట్లాడుతూ, "ఆంధ్రలో తిరిగి మామూలు పరిస్థితులు ఏర్పడిన తరవాత ప్రజాభిప్రాయం స్పష్టం కాగల"దని కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ శంకర్ దయాళ్ శర్మ చేసిన ప్రకటనపట్ల హర్షం వెలిబుచ్చారు.

రాష్ట్ర విభజన సమస్యపై కొద్ది మాసాలలో జనవాక్య సేకరణ జరిగినట్లయితే, వెలువడనున్న తీర్పుకు కట్టుబడి వుండ వలసిందిగా ప్రజలను కోరగలమని ఆంధ్రోద్యమ నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు.

నలుగురు సహచరులతో నేటి ఉదయం ఢిల్లీనుండి ఇక్కడకు రాగానే హైదరాబాదు విమానాశ్రయంలో పత్రికలవారికి శ్రీ రెడ్డి పై విషయం చెప్పారు.

ఈరోజు పత్రికలలో వచ్చిన వార్త కంటె మించి తాను చెప్పదలచుకొన్నది ఏమీ లేదని మొదట శ్రీ సుబ్బారెడ్డిఅన్నారు.

తర్వాత విలేకరులు విమానాశ్రయం మొదటి అంతస్తులో ఆయన విశ్రాంతికి వెళ్ళిన గదిలోకిపోయి కలుసుకొనగా ఆయన ఈ విషయాలు చెప్పారు.

ఆయనతో ఢిల్లీనుంచి వచ్చిన మాజీ మంత్రులు, వాన్-గెజిటెడ్, నాల్గవ తరగతి ఉద్యోగులు, కొందరు వైద్యులు, యితరులు గదిలో శ్రీ సుబ్బారెడ్డిని చుట్టుముట్టారు.

ఒక వైపు పార్టీకి రాజీనామా ఇచ్చి మరొకవైపు కాంగ్రెసు అధ్యక్షునిపై ఆశలు పెట్టుకోవడంతో పార్టీలో మీదు ఇంకా వున్నారో లేరో తెలియడంలేదని ఒక విలేకరి అడిగారు.

రాజీనామా లేఖల విషయంలో నిర్ణయం గైకొనేందుకు రెండుమూడు వారాల గడువు యివ్వడం జరిగిందని ఆయన అన్నారు.

సంయుక్త కార్యాచరణ సంఘంలో కాంగ్రెసేతర పార్టీల సభ్యులు తమ ఢిల్లీ యాత్రలో వెళ్లడించిన అభిప్రాయాలు ప్రస్తావించగా వారు ఏమన్నారో తమకు తెలియదని శ్రీ రెడ్డి సమాధానం యిచ్చారు.

"నాకు అందిన వర్తమానం ప్రకారం ఢిల్లీ వెళ్ళడం వాంఛనీయం కాదని వారు అన్నట్టు తెలిసింది. వారి అభీష్టానికి వ్యతిరేకంగానే నేను ఢిల్లీ వెళ్ళాను".

మీ వైఖరి ఏమిటి? మీరు సంయుక్త కార్యాచరణ సంఘంలో ఉన్నాననుకుంటున్నారా అని అడుగగా "వారితో మాట్లాడాలి. మొదట వారి వైఖరేమిటో నేను తెలుసుకుంటే అతర్వాత నా వైఖరి మీకు చెబుతాను".

ఈ అంశంపై ప్రశ్నోత్తరాలు జరుగుతున్నప్పుడు శాసనసభ్యుడు శ్రీ వసంత నాగేశ్వరరావు సుబ్బారెడ్డికి ఏదో వలహా యిస్తున్నట్టు కనిపించింది. అయితే "వారితో మొదట మాట్లాడాలి" అని శ్రీ సుబ్బారెడ్డి అన్న మాటలు మాత్రం వినిపించాయి.

స్వాగతం చెప్పేందుకు వచ్చిన వారిలో ప్రభుత్వ ఉద్యోగులు, నలుగురైదుగురు శాసనసభ్యులు కనిపించారు. వారిలో తెలంగాణా కాంగ్రెసు ఫోరం కార్యదర్శి శ్రీ కె. వి. శేషయ్యలు కూడా ఉన్నారు.

శ్రీ సుబ్బారెడ్డి, ఆయన సహచరులు ప్రయాణీకులు చేదివుండే హాల్‌లోకి రాగానే జై ఆంధ్రా, సుబ్బారెడ్డి వర్ధిల్లాలి అనే నినాదాలు వినిపించాయి.

సుబ్బారెడ్డి వచ్చిన రెండు గంటల అనంతరం డాక్టరు మర్రి చెన్నారెడ్డి వెళ్ళి ఆంధ్రోద్యమనాయకులతో సమావేశం జరిపారు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడే వరకు హైదరాబాదు గడ్డమీద అడుగుపెట్టనని ప్రతిన చేసిన శ్రీ సుబ్బారెడ్డి విమానాశ్రయం నుంచి నేరుగా విజయవాడ వెళ్ళారు. నగరంలో నుంచే వెళ్ళారు. ఆయన ఎక్కడా కాలు కిందపెట్టలేదు.

శ్రీ శర్మ ప్రకటనకు భాష్యం చెబుతూ శ్రీ సుబ్బారెడ్డి, దీని అర్థం ప్రజాభిప్రాయం తెలుసుకొనేందుకు రిఫరెండం జరగగలదని భావించుతున్నానని అన్నారు. ఇది శుభ పరిణామమేనని అన్నారు. అలా జరిగితే దానిని ప్రజలు తప్పకుండా ఆమోదించగలరని. అందుకు శ్రీ శర్మ కృషి చేయగలరని, రిఫరెండం కొంది మాసాలలోనే జరగగలదని ఆశిస్తున్నానని శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు.

ఆంధ్ర ప్రాంతం ప్రయోజనాలు దెబ్బతినబోవన్న హామీ కేంద్ర నాయకులు యిచ్చారని ఆయన పేర్కొన్నారు.

ఢిల్లీ చర్చల గురించి ఆశాభావంతో వున్నారా అని ప్రశ్నించగా, "నేను ఆశాభంగము పొందలేదు. పంతొమ్మిదంగాను లేను. మా కోరికలను కేంద్ర నాయకులు త్రోసి పుచ్చనందున ఆశాభంగం కలగలేదు. ఇప్పటిదాన మేము సాధించినదేమీ లేనందున పంతొమ్మిదంగాను లేను" అని ఆయన అన్నారు.

కాంగ్రెస్ ప్రెసిడెంట్ లెజిస్లేటర్ల రాజీనామాలు అంగీకరించకపోతే మీరేమి చేయదలచారు. అని అడుగగా ఇంతవరకు తమ రాజీనామా పత్రాలను ఆమోదించలేదని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. భావి కార్యక్రమం గురించి మార్చి 18 న తిరుపతి సమావేశంలో నిర్ణయం తీసుకోగలమని అన్నారు. కాంగ్రెస్ వాదులుగానే కొనసాగాలా లేక కాంగ్రెసునుంచి తప్పుకోవాలా అన్నది అప్పుడు నిర్ణయించగలమని అన్నారు.

కాంగ్రెసేతర ప్రత్యేకాంధ్రోద్యమ నాయకులు తన ఢిల్లీయాత్రను వ్యతిరేకిస్తూ చేసిన ప్రకటనలను ప్రస్తావించి శ్రీ సుబ్బారెడ్డి, వారితో తాను సంప్రదించి, ఢిల్లీ చర్చలవల్ల వారి వైఖరిమీద తెలుసుకోగోడుతున్నానని అన్నారు.

ఎస్. జి. ఓ.ల సమ్మె సమస్య

శ్రీ సుబ్బారెడ్డి వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 11— తమ సమ్మెను విరమించాలా వద్దా అనే విషయాన్ని ఉద్యోగస్థులే నిర్ణయించుకోవాలని ఆంధ్రోద్యమనాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నే డిక్కడ ప్రకటించారు.

ఢిల్లీనుంచి రాగానే విమానాశ్రయంలో పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, సమ్మె చేసే ఉద్యోగులకు తాము చేసే మాదన ఏమిలేదని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. ఉద్యోగుల ప్రతినిధులతో ఈరోజు చర్చలు జరుపుతారనే వార్తలో యథార్థమైనావున్నదా అని అడుగగా, వారితో వారే చర్చలు జరుపుకోవాలని, వాని కార్యక్రమం వారే నిర్ణయించుకోవాలని శ్రీ రెడ్డి అన్నారు.

ప్రజా శ్రేయస్సు పరమావధి అనుకుంటున్నవారు, ప్రజల ఇక్కట్లు దృష్టిలో వుంచుకొని సమ్మె విరమించవలసిందిగా ఎస్. జి. ఓ. లకు చెబుతారా అని అడుగగా, "ఈ బాధ్యత" అని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

మాట వారికే చెప్పండి మీదు" అని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

ఉద్యమ నాయకులపై ఉద్యోగస్తులు ఆధారపడుతున్న సంగతి ఒకరు గుర్తుచేసినప్పుడు, సమ్మెకొనసాగిస్తే వారికి సహాయపడేందుకు ప్రయత్నించడం మా నైతిక బాధ్యత" అని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

మంగళవారం నుంచి పాల ప్రాజెక్టు సిబ్బంది సమ్మె విరమణ

కార్యాచరణ మండలి సారధ్య సంఘం తీర్మానం

విజయవాడ, మార్చి 11— ఆంధ్రోద్యమం సందర్భంగా, రెండు మాసాలుగా సమ్మెలోవున్న ఆంధ్ర ప్రాంతం పాల ప్రాజెక్టు ఉద్యోగులు, ఇతర పనివారలు సమ్మెను విరమించుకుని, మార్చి 13న తిరిగి డ్యూటీలో చేరాలని నిర్ణయించారు.

మిల్క్ ప్రాజెక్టు ఉద్యోగుల కార్యాచరణ మండలి సారధ్య సంఘం నిన్న ఇక్కడ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నది.

ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని నేడు విడుదల చేశారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నరు, పాల ఉత్పత్తిదారులు, పాల వినియోగదారులు, ఇంకా పెక్కుమంది వ్యక్తులు చేసిన విజ్ఞప్తుల దృష్ట్యాను పాల పరిశ్రమకు ఎర్పడిన ఇబ్బందుల దృష్ట్యాను సారధ్య సంఘం మార్చి 13 నుంచి సమ్మెను విరమించాలని నిర్ణయించిందని ఆ తీర్మానంలో వుంది.

శ్రీకాకుళం నుంచి చిత్తూరుజిల్లా వరకు మొత్తం ఆంధ్రప్రాంతంలోని పాల ప్రాజెక్టు ఉద్యోగులంతా మార్చి 13నుంచి డ్యూటీలో చేరవలసినదిగా సారధ్యసంఘం విజ్ఞప్తి చేసింది.

కడచిన 61 రోజుల సమ్మె కాలంలోను ఆంధ్రప్రాంతంలోని ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని వర్గాల వారు, సిబ్బంది చూపిన సమైక్యతను, సంఘీభావాన్ని సారధ్య సంఘం ప్రశంసించింది.

సమ్మెకాలంలో ప్రాజెక్టుసిబ్బందికి అండదండలు ఇచ్చి సహకరించిన పలు సంస్థలకు, నలుగురు ప్రముఖులకు కృతజ్ఞత తెలుపుతూ, సమ్మెవల్ల విశేషంగా ఇబ్బందులకు గురయిన పాలఉత్పత్తిదారులకు, పాల వినియోగదారులకు, పత్రికలకు తమ విచారం ప్రకటిస్తూ సమావేశం తీర్మానించినది.

సమ్మెలో పాల్గొన్న సిబ్బంది కొర్కెలను ప్రభుత్వానికి తెలిపి మధ్యవర్తిత్వం నెరపవలసిందిగా సారధ్య సంఘం కోరింది.

సంతృప్తికరమైన పరిష్కారాన్ని సాధించుటకు కృషి పల్చిన కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్, విజయవాడ పాల ప్రాజెక్టు ప్లాంటు మేనేజరు శ్రీ కె. రామకృష్ణారావులకు కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశం తీర్మానించింది.

సమ్మె విరమణ జరిగినందువలన, ప్రభుత్వం పాలకొనుగోలు ధరను లీటరు ఒకటికి రు. 0.18 పైసలు పెంచినందువల్ల పాల ఉత్పత్తిదారులు వెనుకటి వలెనే తమ పాలను పాల ప్రాజెక్టులకు సరఫరా చేసి హృదయపూర్వకంగా సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించినది.

సమ్మె విరమణ పిలుపునందుకొని ఆంధ్ర ప్రాంతంలోని యావన్మంది సిబ్బంది ఈ నెల 13 వ తేదీ మంగళవారంనుంచి పనులకు హాజరుకావలసినదిగా విజ్ఞప్తిచేస్తూ సమావేశం తీర్మానించింది.

లోకంతీరు

"మీ ఆయన ఎప్పుడు చూచినా సన్మానానికి వెళ్ళారని అంటావు. రాసింది ఒక కథే కదమ్మా?"

"రాసింది ఒక కథే, సన్మానాలు మాత్రం ఇప్పటికి నాలుగు అయ్యాయి పిన్నీ!"

కడపలో ప్రత్యేకాంధ్ర ఉద్యమకారులపై లాఠీచార్జి

స్పీకర్ రంగారెడి సమక్షంలో సమైక్యతావాదులకు, ఆందోళనకారులకు ఘర్షణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, మార్చి — పక్కిరాపల్లి-రాయచోటి జంక్షన్ రోడ్డు సమీపాన వున్న ఇక్కడ మాజీ మంత్రి శ్రీ రాజగోపాలరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సూర్యనారాయణరెడ్డి, శాసనసభ్యుడు శ్రీ బి. వీరారెడ్డి వర్గానికి, ప్రత్యేకాంధ్ర ఆందోళనకారులకు మధ్య పది నిమిషాలపేపు ఉభయ పక్షాల రాళ్లు విసురుకున్న సందర్భంగా సి. ఆర్. పి. లాఠీఛార్జికి దిగింది. కలెక్టర్ శ్రీ వి. తంత్రమోళ్ ఆదేశంపై లాఠీచార్జి జరిగింది.

సమైక్యతావాదులకు, ప్రత్యేకాంధ్ర వాదులకు మధ్య రాళ్ళతో కొట్లాట ప్రారంభమైనవుడు ఆ మధ్యలో జిల్లా కలెక్టర్, ఎస్. పి., రెవిన్యూ ఆఫీసరు, పత్రికలవారు, ఇతర పోలీసు అధికారులు యిరుక్కుపోవడం జరిగింది. అయితే అదృష్టవశాన ఎవరూ గాయపడ లేదు.

స్పీకరకు వినతి

రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి ఇక్కడ ప్రభుత్వపు గెస్ట్‌హౌస్‌లో బసచేసిన సందర్భంగా ఆయనను కడప జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. రంగారెడ్డి, జిల్లా ఎస్. టి. జి. ఓ సంఘం అధ్యక్షుడు శ్రీ కె రామమూర్తి, జిల్లా స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ జి. హనుమంతరెడ్డి కలుసుకున్నారు.

తమను కలుసుకోవడానికి వచ్చిన ప్రత్యేక రాష్ట్రవాదుల నుద్దేశించి ప్రసంగించవలసిందిగా వారు రంగారెడ్డిని కోరారు. తమను కలుసుకోవాలనుకున్న ప్రత్యేక రాష్ట్రవాదులను పోలీసులు అడ్డుకొనిందారని వారు తెలిపారు.

వక్కరావల్లి-రాయచోటి రోడ్డు జంక్షన్ వద్ద ప్రత్యేక రాష్ట్ర ఆందోళనకారుల నుద్దేశించి మాట్లాడడానికి అంగీకరించిన శ్రీ రంగారెడ్డి జంక్షన్ వద్దకు చేరుకున్నారు. 15 నిమిషాలపేపు మాట్లాడారు. కాగా, స్పీకర్ జంక్షన్‌కు వచ్చేసరికి శ్రీయుతులు రాజగోపాలరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, బి. వీరారెడ్డి ఆయన వెనకవేచ్చి, శ్రీ రంగారెడ్డి ప్రసంగం పూర్తిఅయ్యేవరకు ఆయనతో పే వున్నారు.

ప్రత్యేకాంధ్రోద్యమకారులలో ఒకరు శ్రీ బి. వీరారెడ్డి (ఎం.ఎల్.ఎ)ని చూడగానే, సమైక్యతావాదులతో మీరు చేతులు కలుపుతున్నారు అని ఆరోపించారు. ప్రత్యేకవాదుల ఆరోపణలు విన్న శ్రీ వీరారెడ్డి తన చెప్పులు విప్పి చూపుతూ ఆందోళనకారులకు సవాలు చేశారు.

శ్రీ వీరారెడ్డి తర్వాత ప్రత్యేకాంధ్రోద్యమకారులను కవ్వించింది. ఫలితంగా సమైక్యతావాదులకు, ప్రత్యేకవాదులకు, మధ్య మూడు నిమిషాలపేపు తీవ్ర వాగ్యుద్ధం జరిగింది. పరిస్థితి కొంత విషమిస్తున్నదని గమనించిన కలెక్టరు తక్షణమే వెంటనే ఇక్కడనుంచి వెళ్ళిపోవాలని, ముందు గెస్ట్‌హౌస్‌కు మరలాలని సమైక్యతావాదులను ఆదేశించారు. అప్పుడైతే తాను వక్కరావల్లి-రాయచోటి జంక్షన్ రోడ్డునుంచి ఆందోళనకారులను తొలగించడానికి చర్యలు తీసుకొనగలనని చెప్పారు.

ఆందోళనకారులను ఎదుర్కొనే బదులు వెనుకకిరిగి పోవలసిందిగా సమైక్యతావాదులకు జిల్లా కలెక్టరు విజ్ఞప్తి చేస్తూ వారిని పదుపాట్లు చేస్తున్న సమయంలో సమైక్యతావాదుల వర్గానికిచెందిన ఒక వ్యక్తి ప్రత్యేక రాష్ట్ర ఆందోళనకారులపైకి ఒక రాయి విసిరాడు.

దీనితో వెంటనే ఆందోళనకారులు రాళ్ళు యిటుకలు పుచ్చుకుని సమైక్యతావాదులపై విసరసాగారు. అటూ యిటూ ఈ రాళ్ళ యుద్ధం కొంతసేపు సాగింది.

మాజీ మంత్రి శ్రీ రాజగోపాలరెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ సూర్యనారాయణరెడ్డి ఉద్రేకంగా ప్రత్యేకవాదులను సవాలుచేయడం ప్రారంభించారు.

దానిపై పరిస్థితి చేయిదాటిపోతుందని గ్రహించిన కలెక్టర్ స్వల్పంగా లాఠీఛార్జి చేయవలసిందిగా సి. ఆర్. పి. కి ఆదేశించాడు. కొంతమంది ఆందోళనకారులకు స్వల్పంగా గాయాలు తగిలాయి.

'సమ్మెకొనసాగించండి'

కృష్ణాజిల్లా నేషనల్ టీచర్స్ నాయకుల విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 11—ఆంధ్ర టీచర్సు కార్యాచరణ సంఘం నిన్న కాకాని గెస్టుహౌస్‌లో సమావేశమై చేసిన నిర్ణయాలు పారం. తిరిగి పిలువు ఇచ్చేవరకు ఉపాధ్యాయులెల్లరు సమ్మె కొనసాగించాలని జిల్లాలోని ఉపాధ్యాయులను కోరుతూ కృష్ణాజిల్లా నేషనల్ టీచర్సు యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. శేషగిరిరావు, ఉపాధ్యక్షుడు శ్రీ వి. జాన్ కోటయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ పిల్లా వెంకటేశ్వరరావు, అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ కుందా ఆశీర్వాదం వేరొక సంయుక్త ప్రకటన చేశారు.

"పాతకాలపు సంకుచిత వైఖరులను విడనాడాలి"

గోదావరిఖని సభలో శ్రీ పి. వి. ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

గోదావరిఖని, మార్చి 11— దేశ ప్రజలంతా ఒకటేనని గ్రహించి, చుట్టూ గోడలు కట్టుకుని కూర్చునే పాతకాలపు వైఖరిని తెలంగాణా ప్రజలు విమర్శించాలని మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఉద్బోధించారు.

కరీంనగర్‌కు 40 మైళ్ళ దూరమగల ఈ బొగ్గుగనుల పట్టణంలో వేలాది కార్మికులు పాల్గొన్న బహిరంగ సభలో ముఖ్యమైన ప్రస్తావనకాని, రాష్ట్ర సమైక్యత, విభజన సమస్యలను కాని ప్రస్తావించకుండా ఆయన ఈ విషయం చెప్పారు.

"చుట్టూ గోడలు పెట్టుకుని, తలుపులు బిగించుకు కూర్చొని, ఎవరిని రానివ్వరాదు" అని నైజాం కాలంనుంచి వున్న అలవాట్లను తెలంగాణా ప్రజలు తొలగించుకోవాలి" అని శ్రీ నరసింహారావు ఉద్బోధించారు.

భారతదేశం అంతా ఒక్కటే, ఎక్కడైనా ఉద్యోగాలు సంపాదించుకుని, జీవితాన్ని వెళ్ళదీయవచ్చునవే భావాన్ని తెలుగు ప్రజలు అలవరచుకోవాలని ఆయన హితవు చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖ సహాయ మంత్రి శ్రీ వి. వెంకటస్వామిని అభినందించడానికి బి. ఎన్. టి. యు. సి. కి అనుబంధంగావున్న సంఘాలు ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.

సాయంత్రం ఆరున్నర గంటలకు ప్రారంభంకావలసిన సభ, నాయకులరాకలో ఆలస్యం కావడంవల్ల నాలుగు గంటలు ఆలస్యంగా ప్రారంభమైనా సాయంత్రం నుంచి వేచివున్న ప్రజలు రాత్రి ఒకటిన్నర వరకు అవకిలో కూర్చున్నారు. సభకు నాలుగువేల మందికి పైగా ప్రజలు హాజరయ్యారు.

కిరోసాం సిమెంట్ ఫ్యాక్టరీ, అంతర్గాం, రామగుండం కార్మికులు జరిపిన సన్మానంలో పాల్గొని కేంద్రమంత్రి శ్రీ వెంకటస్వామి,

(మిగతా 9వ పేజీలో)

గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో శ్రీ బి. వి. సుబ్బారెడ్డి విజయవాడ రాక

విజయవాడ, మార్చి 11—ప్రత్యేకాంధ్ర కాంగ్రెసు నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఈరోజు రాత్రికి ఇక్కడికి హైదరాబాద్ నుంచి గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్నారని ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి కార్యాలయం కార్యదర్శి శ్రీ వి. ఎల్. సుందరరావు తెలుపుతున్నారు.

ఆయన విజయవాడలోని సర్క్యూట్ హౌస్ ప్రకృన పి.డబ్ల్యు.డి. ఇన్‌స్పెక్షన్ బంగాలాలో బసచేస్తారు.

ప్రతిపక్షాలపై ప్రధాని ఇందిర నిశిత సమర్థ

రాష్ట్రవిభజనవల్ల అభివృద్ధి అసాధ్యమని వివరణ

దండి, మార్చి 11 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు ప్రతిపక్షాలను విమర్శించారు. "ఇవి ప్రతిపక్షంకోసం ప్రతిపక్షంగా మాత్రమే పాలక పక్షాన్ని వ్యతిరేకిస్తున్నవి" అని ఆమె అన్నారు.

చరిత్రాత్మకమైన దండి సత్యాగ్రహ యాత్ర 43 వార్షికోత్సవంలో పాల్గొన్న అనంతరం శ్రీమతి గాంధి ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ పై విమర్శ చేశారు.

దౌర్జన్య మార్గం పట్టినవుడు స్వాతంత్ర్యోద్యమాన్ని విలిపివేయవలసిందిగా మహాత్మా గాంధి కూడా పిలుపు యిచ్చారని ఆమె అన్నారు.

ఆమె ఏఒక్క పార్టీని పేరుపెట్టి ప్రస్తావించకుండానే, గాంధేయ సిద్ధాంతాలలో తమకు విశ్వాసంవున్నదని ప్రకటించే కొన్ని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని బలహీనపరచేందుకు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చర్యలలో పాల్గొంటున్నారని అన్నారు. ఈ దోరణి గాంధేయసిద్ధాంతాలకే విరుద్ధమని ఆమె అన్నారు.

ఒక ప్రమాదాన్ని పడగొట్టడంద్వారానో లేదా బలహీనపరచడం ద్వారాను లేదా దౌర్జన్యపూరిత ఉద్యమాలద్వారానో, రాష్ట్ర విభజనోద్యమంద్వారానో అభ్యుదయం, అభివృద్ధి అసాధ్యమని ఆమె అన్నారు.

స్వాతంత్ర్య సమరంలో ప్రసిద్ధికెక్కిన దండియాత్రలో ప్రస్ఫుటమైన త్యాగశీలం, సమైక్యత, ధృఢనిశ్చయం, పరస్పర విశ్వాసం దారిద్ర్య నిర్మూలనకు అవసరమని, తిరిగి ఈ ధోరణి ప్రబుద్ధం కావాలని శ్రీమతి గాంధీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితి

ప్రధాని ఆందోళన

బరోడా, మార్చి 11— మైసూరు మహారాష్ట్ర, ఆంధ్ర, రాజస్థాన్‌లలో దుర్భిక్ష పరిస్థితి చాలా తీవ్రంగాను, అసాధారణంగాను ఉన్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్నరాత్రి ఇక్కడ చెప్పారు.

అనకట్టలవద్ద కాలువలలో నదులలో నీరు ఎండిపోయిందని ఆమె చెప్పారు. బంగ్లాదేశ్ పరిణామాల తరువాత, పాకిస్తాన్‌తో యుద్ధం తరువాత దేశ ఆర్థిక విధానంపై ఈ దుర్భిక్షం ప్రభావం వుందని హర్షీ విమానాశ్రయంవద్ద కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని చెప్పారు.

ఈ క్లిష్ట పరిస్థితి రెండున్నర నెలలు ఉంటుందని భావిస్తున్నట్టు ఆమె చెప్పారు.

తిరుపతి సమావేశానికి ఇండిపెండెంట్ శాసన సభ్యులకు కూడా ఆహ్వానం

మాజీమంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11— రాష్ట్ర విభజనోద్యమ భవితవ్యం చర్చించేందుకు ఈ నెల 18 న తిరుపతిలో జరిగే సమావేశానికి ఇండిపెండెంట్ శాసన సభ్యులను కూడా ఆహ్వానించినట్టు కాంగ్రెసు కార్యకారణ సంఘ కార్యదర్శి శ్రీ బానిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు ప్రకటించారు.

కాంగ్రెసు నాయకులతో సన్నిహితంగా వుంటున్న శ్రీ ఎ. శ్రీరాములు, శ్రీ శ్రీనివాసులు రెడ్డి సమావేశంలో పాల్గొనే అవకాశం కల్పించేందుకు ఇండిపెండెంట్ సభ్యులను కూడా ఆహ్వానించాలనుకున్నారని తెలిపింది.

అయితే, ఇంతవరకు సమైక్యతావాదులుగా వున్నవారందరికీ కూడా శ్రీ సుబ్బారెడ్డి ఉత్తరాలు వ్రాయగలరని, విభజనోద్యమంలో భాగస్వాములు కాని వారు భాగస్వాములు అయ్యేందుకు ఇది తుది అవకాశమని శ్రీ కృష్ణమూర్తి నాయుడు చెప్పారు.

విభజనోద్యమ ఆంధ్ర కాంగ్రెసు నాయకుడు శ్రీ బానిరెడ్డి అస్వస్థులుగా వున్నారని మాజీ మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు తెలియజేశారు.

శ్రీ సుబ్బారెడ్డితో పాటు శ్రీ కృష్ణమూర్తి నాయుడు, శ్రీ గోపాలనాయుడు, శ్రీ మునిస్వామి, శ్రీ సాని సూర్యనారాయణ రాజా ఢిల్లీ నుంచి వచ్చారు.

మూడు రోజులుగా శ్రీ బానిరెడ్డికి జ్వరం తగులుతున్నదని, ప్రయాణం చేసే స్థితిలో లేకపోవడం వల్ల ఆయన ఢిల్లీలోనే వున్నారని శ్రీ నాయుడు చెప్పారు.

శ్రీ మూర్తి రాజు కూడా ఇంకా ఢిల్లీలోనే వున్నారు.

నిర్యాణము

కీ. శే. కొడాలి పురుషోత్తంగారి కుమారుడు
శ్రీ కొడాలి లక్ష్మీనారాయణగారు ది. 2-3-1973 స్వర్గస్తులైనారు. ది. 13-3-1973 మంగళవారము రోజు తెనాలి తాలూకా మోపర్రు గ్రామములోని మా స్వగృహమందు "పెద్దకర్మ" జరుగును గాన తెలియజేయడమైనది.

ఇట్లు, కుమారులు

గుంటూరు 7-3-1973 } కొడాలి లక్ష్మీ హనుమంతరావు, " రంగారావు.

1973 మార్చి 12 సోమవారం
శ్రీ వికారి నామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ అష్టమి
అష్టమిః పగ 1–56
మృగశిరః సా॥ 6–15
వర్జ్యంః రా॥ 2.14 నుంచి 3.40 వరకు

* * *

1973 మార్చి 13 మంగళవారం
శ్రీ వికారి నామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ నవమి
నవమిః పగ॥ 12–04
ఆరుద్రః సా॥ 5–06
వర్జ్యంః తె॥ 4.36 నుంచి 6.08 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

భారత, పాకిస్తాన్‌ల సాంస్కృతిక బృందాలు

పశ్చిమ పాకిస్తాన్ ముఖ్యమంత్రి వివరణ

అమృతసర్, మార్చి 11— భారత–పాకిస్తాన్‌లమధ్య 'ఆరోగ్యపూరితమైన [illegible] వరణాన్ని' నెలకొల్పడానికి, రెండు [illegible]ల మధ్య సంబంధాలు పెరుగువర్చాలన్న దృష్టితో ఉభయదేశాలలో తరచుగా సాంస్కృతిక బృందాలు పర్యటిస్తూవుండాలని పశ్చిమ పాకిస్తాన్ ముఖ్యమంత్రి శ్రీ మాలిక్ మీర్జా ఖలీల్ నేడు మాచిందారు.

నౌకాబళం నావికులను పరస్పరం మార్చుకొనిన అనంతరం పాకిస్తాన్ దూతగంలోనే విలేకరులతో మాట్లాడుతూ రెండు దేశాల శ్రేయస్సుకు నిమ్మా ఒప్పందం సారాంశాన్ని వక్రీకరించడం చేయవలసిన అవశ్యకత కలదని అన్నాడు.

ప్రధాని ఎదుట నల్లజెండాల ప్రదర్శన

ద్రవ్యసంక్షోభానికి పరిష్కారం

ఫ్రెంచి ఆర్థిక మంత్రి విజ్ఞప్తి

పారిస్, మార్చి 11— ప్రస్తుతపు ద్రవ్యసంక్షోభానికి అంతర్జాతీయ పరిష్కారం అవసరమని ఫ్రెంచి ఆర్థిక మంత్రి వలెరీ కార్డ్ డిస్టాంగ్ నిన్న 14 దేశాల మహాసభను ప్రారంభిస్తూ విజ్ఞప్తి చేశారు.

ఒక ఉమ్మడి అంతర్జాతీయ పరిష్కార మార్గం అవలంబించడానికి అంగీకరించడంలో విఫలమైతే అది, ద్రవ్య వ్యవస్థ ఏ మారకంరేటు సుస్థిరతపై ఆధారపడివుందీ ఆ సూత్రాన్నే ప్రశ్నించినట్లు కాగలదని ఆయన అన్నారు.

అంతేకాదు, ఒక పరిష్కారానికి రాజీ లకపోతే, సువ్యవస్థితమైన ప్రపంచ ద్రవ్య వ్యవస్థను తిరిగి నెలకొల్పడం చాల కష్టమైపోయే పద్ధతిగా స్పెక్యులేటర్లు చేయగల ప్రమాదం వున్నదని కూడా ఆయన హెచ్చరించారు.

మరి వారంపాటు మారక ద్రవ్యం మార్కెట్ల మూత

వచ్చే వారం పది దేశాల మంత్రుల స్థాయి రెండవ సమావేశం జరిగే వరకు విదేశీ మారక ద్రవ్య మార్కెట్లు మూతపడి వుంటగలవని పశ్చిమ జర్మన్ ఆర్థిక మంత్రి స్కిమిట్ చెప్పారు.

అగ్నిప్రమాదంలో 11 మంది మరణం

దక్షిణ జపాన్ నగరం ఆస్పత్రిలో

కిటాకుషు (జపాన్), మార్చి 11— దక్షిణ జపాన్ నగరమైన కిటాకుషువద్ద అయిదు అంతస్తుల ఆస్పత్రిలో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో కనీసం 11 మంది చనిపోయారని పోలీసులు తెలియజేశారు.

సుమారు 100 మంది గాయపడ్డారు వారిలో కనీసం 30 మంది తీవ్రంగా గాయపడ్డారు.

చనిపోయినవారిలో ఎక్కువ మంది రోగులని పోలీసులు తెలియజేశారు.

వాఘా సరిహద్దు వద్ద పౌర ఖైదీల మార్పిడి

అమృత్‌సర్, మార్చి 11— 1971 యుద్ధ సందర్భంలో అరెస్టు చేసిన వాణిజ్య నౌకా సిబ్బంది, పౌర ప్రయాణీకులను ఇండియా, పాకిస్తాన్‌లు నిన్న వాఘా సరిహద్దు వద్ద మార్పిడి చేసుకొన్నాయి.

ఇండియా 101 మంది నౌకా సిబ్బందిని, 152 మంది ప్రయాణీకులను పాకిస్తాన్‌కు అప్పగించింది. పాకిస్తాన్ నౌకా సిబ్బందిని గాని, ప్రయాణీకులనుగాని మొత్తం 79 మందిని ఇండియాకు అప్పగించింది.

ఉత్తర వియత్నాంకు కెనడా గుర్తింపు

హానోయి, మార్చి 11— కెనడా, ఉత్తర వియత్నాంలు ఒకరి నొకరు గుర్తించుకోవడానికి ఏకీభవించినట్టు టాస్ తెలియజేసింది.

ప్రతి సోమవారం బస్సుల పికెటింగ్

విజయవాడ విద్యార్థినాయకుడు శ్రీ కమలాకరరావు విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 11— మొన్న విజయవాడలో విద్యార్థి ప్రతినిధుల సమావేశంలో జరిగిన తీర్మానం ప్రకారం ప్రతి సోమవారం ఆర్. టి. సి. బస్సుల నిలుపుదల కార్యక్రమాన్ని, ప్రతిరోజు రైళ్ళ నిలుపుదల కార్యక్రమాన్ని వెంటనే అమలు జరపడం ప్రారంభించాలని విద్యార్థి సంఘాలకు, విద్యార్థులకు, వివిధ సంఘాల వారికి, ప్రజలకు విజయవాడ విద్యార్థి కార్యాచరణ సంఘం వారు విజ్ఞప్తి చేశారు.

రేపు ఉదయం అయిదుగంటలకు విజయవాడ ఆర్. టి. సి. బస్సు స్టాండు లో జరిగే పికెటింగ్‌లో పాల్గొనాలని, అలాగే ప్రతి పూటలోను బస్సుల, రైళ్ళ పికెటింగ్ జరపాలనికూడా వారు విజ్ఞప్తి చేశారు.

సమ్మెలో పాల్గొంటున్న ఎన్.జి.ఓలకు, ఉపాధ్యాయులకు సహాయం చేయాలని, సమైక్యతావాదులను సాంఘిక బహిష్కరణ చేయాలని, వారి ఊరేగింపులను, సభలను బహిష్కరించి ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని విద్యార్థి కార్యాచరణ సమితి ఉపాధ్యక్షులు శ్రీ సి హెచ్. కమలాకరరావు ఒక ప్రకటనలో కోరారు.

హిందుస్తాన్ జింక్ కంపెనీ నష్టాలు బాగా తగ్గుదల

న్యూఢిల్లీ, మార్చి 11— హిందూస్తాన్ జింక్ కంపెనీకి 1971—72 సంవత్సరంలో 24—21 లక్షల రూపాయలు నష్టం వచ్చినట్టు అధికార పత్రికా ప్రకటనమీద తెలుస్తున్నది. 1970—71 సంవత్సరంలో ఈ కంపెనీకి 1.17 కోట్ల రూపాయలు నష్టం వచ్చింది.

1971—72 సంవత్సరంలో ఈ కంపెనీ మొత్తం 496—37 లక్షల రూపాయల వ్యాపారం చేసింది. అంతకుముందు సంవత్సరం 455—17 లక్షల రూపాయల వ్యాపారం చేసింది.

ఉత్పత్తి, అమ్మకాల పరిస్థితి పెరుగుగావటం ఇందుకు కారణమని, వ్యాపారం మరింత పెరుగుగాగలదని భావిస్తున్నట్టు ఆ ప్రకటనలో తెలియజేశారు.

తెనాలిలో ఉద్రిక్త పరిస్థితికి దారితీసిన సంఘటనలు

ఆంధ్రసేన కార్యదర్శి ఖండన

విజయవాడ, మార్చి 11— ఆంధ్రసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. యల్. నరసింహారావు ఈక్రింది ప్రకటన చేస్తూన్నారు :—

నేడు ఆంధ్రదేశమంతటా శాంతి భద్రతలు, ప్రధాని ప్రకటనను పురస్కరించుకొని సుస్థిరంగా వున్న దృష్ట్యా ఉద్యమం ఉల్లారిపోయిందనే ఒక భావాన్ని ఏర్పరచుకొని పోలీసులు, సి. ఆర్. పి. ల వలంపూర్వక సహకారంతో సమైక్యతావాదులు విజృంభించి దౌర్జన్యాలను, గూండాయిజాన్ని చలాయిస్తున్నారు.

నిన్న తెనాలిలో జరిగిన సంఘటనను చూచుకుంటే, సమైక్యతావాదులకు రక్షణ పేరుతో సుమారు అయిదు వేలమంది పోలీసు, సి. ఆర్. పి. దళాలను రప్పించి ప్రజలను భయభ్రాంతులనుచేసి యువకులను, విద్యార్థులను రెచ్చగొట్టడానికి, పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడడానికి కారకులవ్వడం ? కాంతిభద్రతలను కాపాడేవనంతో అరాచకాన్ని సృష్టిస్తున్నది ఎవరు ?

సమైక్యత పేరుతో పూరేగింపులు చేస్తూ ఇండ్లపై, హోటళ్ళపై, దుకాణాలపై దాడి చేస్తూ అక్కడి వస్తు సామగ్రికి నష్టం కలిగించడానికి బాధ్యులెవరు ? ముక్కోటి ఆంధ్రుల ప్రియతమ నాయకుడైన శ్రీ కాకాని వెంకటరత్నం విగ్రహం ధ్వంసం చేయడాన్ని ఆంధ్రసేన గర్హిస్తోంది.

ఈ నష్టపరిహారాలకు ప్రభుత్వం సమైక్యత వాదులకు చెల్లించినట్టు చెల్లిస్తుందా ? మరి ఒక్కసారి ఉద్యమాన్ని ఉధృతం చేయవలసినఅవసరం మనకు ఏర్పడివుంది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనయే మన లక్ష్యం. లక్ష్యం సాధించేవరకూ పోరాడుదాం. నాయకుల ఆదేశాలతో మనకు పని లేదు, మనలో ప్రతిఒక్కరమూ నాయకులమే. ఉద్యమాన్ని ఉధృతం చేయవలసిందిగా "ఆంధ్రసేన" యువకిశోరాలకు, విద్యార్థి యువజన వంఘాల సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాడు.

"ప్రభుత్వ కార్యక్రమాలను బహిష్కరించండి"

అఖిల భారత ఆలిఘర్ ముస్లిమ్ విశ్వవిద్యాలయం సదస్సు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, [illegible] ప్రభుత్వ కార్యక్రమాలన్నింటిని [illegible]వ వలసిందని, వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓటు చేయవలసిందని అఖిల భారత ఆలిఘర్ ముస్లిమ్ విశ్వవిద్యాలయ సదస్సు విన్న ముస్లిమ్‌లకు, ఇతరులకు విజ్ఞప్తి చేసింది.

ప్రజాస్వామ్య విరుద్ధ ఆలిఘర్ ముస్లిమ్ విశ్వవిద్యాలయ సవరణ చట్టానికి విరవనగా ఈ చర్య తీసుకోవాలని ప్రత్యేకించి యు.పి. ఒరిస్సాలలోని వారికి విజ్ఞప్తి చేసింది.

తమ కోర్కెకు మద్దతుగా పార్లమెంటు ఎదుట ప్రదర్శన ఏర్పాటు చేయడానికి ముగ్గురితో కూడిన కమిటీని కూడా సదస్సులో ఏర్పాటు చేశారు.

రోజంతా చర్చలు జరిపిన తరువాత సదస్సు ఈ మేరకు తీర్మానించింది. స్వతంత్ర పార్టీ చైర్మన్ శ్రీ పిలూమోడీ, పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. ఎస్. మిశ్రా, బి. కె. డి. నాయకుడు శ్రీ క్యామ్‌లాల్‌యాదవ్, ఎస్.ఎస్.పి. నాయకులు శ్రీ రాజీరే, శ్రీ రాజ్‌నారాయణ్ సదస్సు తీర్మానానికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు. సదస్సుకు కాశ్మీర్ నాయకుడు షేక్ అబ్దుల్లా, ప్రముఖ కాంగ్రెసు నాయకుడు శ్రీ త్రిలోక్‌సింగ్ కూడా హాజరయ్యారు.

గత లోకసభ ఎన్నికల సందర్భంలో అల్పసంఖ్యాక వర్గాలు నడుపుతున్న సంస్థలకు స్వయం పరిపాలనాధికారం ఇస్తామని చేసిన వాగ్దానం నుంచి అధికార పార్టీ వెనక్కు తగ్గిందని ఆ తీర్మానంలో ఆరోపించారు.

ప్రస్తుత చట్టాన్ని రద్దు చేసే వరకు ప్రజాస్వామిక పద్ధతులలో ఉద్యమాన్ని నడపడానికి శ్రీ ఇబ్రహీమ్ సులేమాన్ సయాత్, డాక్టర్ అజ్‌వరీదీ, శ్రీ వలావుద్దీన్ ఒవాసీలతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

కేరళలో సి. పి. ఐ. నాయకత్వానవున్న మిశ్రమ మంత్రివర్గంనుంచి ముస్లిమ్‌లీగ్ వైదొలగాలని కొంతమంది ప్రతినిధులు సూచించారు. గతంలో మాదిరిగానే ఉద్యమానికి తమ సంస్థ పూర్తిమద్దతు ఇస్తుందని లీగ్ నాయకులు హామీ ఇవ్వటంతో వారు తమ సూచనను ఉపసంహరించుకొన్నారు.

సాంఘిక సంక్షేమ ఉపాధిశాఖ

రాష్ట్ర సచివాలయంలో నూతనంగా ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 11— గిరిజనులు పెద్దోళ్ళదొరలాలు, వెనుకబడిన తరగతులు మహిళలు, యువకుల సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకై రాష్ట్రప్రభుత్వం సచివాలయంలో ప్రత్యేక శాఖను ఏర్పాటు చేస్తున్నది.

ఏప్రిల్ మొదటి తేదీనుంచి ఈ కొత్తశాఖ అమలులోకి వస్తుంది. దీనిపేరు సాంఘిక సంక్షేమ, ఉపాధిశాఖ. ఈ విషయాన్ని గవర్నరు పలహారాదు శ్రీ శరీన్ నిన్న తెలియచేశారు.

క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఈ శాఖ అధీనంలో వుంటాయని ఆయన తెలిపారు. బలహీనవర్గాల సంక్షేమానికి కృషిచేయడంతోపాటు, సాంఘిక, సంక్షేమ సమస్యలను నిర్వహిస్తున్న ఇతర డిపార్టుమెంటల్ హెడ్స్‌తో సమన్వయానికి కూడా పాటుపడుతుంది.

కాంగ్రెసుసోషలిస్టుకార్యాచరణ ఫోరం ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు

హైదరాబాద్, మార్చి 11— కాంగ్రెసు సోషలిస్టు కార్యాచరణ ఫోరం హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో నేడు శ్రీ పి. ఎస్. సత్య నారాయణ్ యాదవ్ నాయకత్వంలో అయిదుగురు సభ్యులు ధరల పెరుగుదలను అధికారుల దృష్టికి కొనివచ్చేందుకుగాను ఇక్కడి కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు.

మార్చి 20 వరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగే శిబిరానికి పోరం కన్వీనర్ శ్రీఎస్. రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

వారణాసిలో 70 మంది విద్యార్థుల అరెస్టు

నిషేధాజ్ఞలు ధిక్కరించినందుకు

వారణాసి, మార్చి 11— నిషేధాజ్ఞల ధిక్కరణ, రాళ్ళు విసరడం, గృహదహనాలు చేశారన్న ఆరోపణలపై సుమారు 70 మంది విద్యార్థులను నిన్న ఇక్కడ అరెస్టు చేసినట్టు జిల్లా మెజిస్ట్రేట్ శ్రీ మహేష్ ప్రసాద్ తెలియజేశారు.

నిషేధాజ్ఞలు ధిక్కరించి ఊరేగింపు జరిపినందుకు అరెస్టు అయిన సుమారు 45 మంది విద్యార్థులను పోలీసు వ్యానులలో తీసుకుపోతుండగా ఉద్రిక్తులైన విద్యార్థులు పోలీసులపై రాళ్ళు రువ్వడం ప్రారంభించారు.

విద్యార్థులు రాళ్ళు విసరడంవల్ల సుమారు 30 మంది పోలీసులు గాయపడ్డారని సీనియర్ సూపరింటెండెంట్ పోలీసు తెలియజేశారు.

గుర్గాకుండ్ పోలీసు అవుట్‌పోస్టులోని కొన్ని సామానులను విద్యార్థులు తగులబెట్టినట్టు, మరికొంత మంది పోస్టాఫీసుకు నిప్పు పెట్టడానికి ప్రయత్నించారని జిల్లా మేజిస్ట్రేట్ తెలియజేశారు.

"చైతన్య భారతి" నాటిక రచనా పోటీ

విజయవాడ, మార్చి 11— స్థానిక సాంస్కృతిక సంస్థ 'చైతన్య భారతి' ఆధ్వర్యాన రచయితలను ఇతోధికంగా ప్రోత్సహించే లక్ష్యంతో సాంఘిక నాటిక రచన పోటీలను నిర్వహిస్తున్నాడు.

ఉత్తమ రచనకు అయిదువందల రూపాయలు పారితోషికంగా ఇస్తారు.

బహుమతిపొందిన రచన ప్రచురణ బాధ్యతను చైతన్య భారతి వహిస్తుంది.

రచనలు వచ్చే జూన్ 15 వ తేదీలోపుగా 'కార్యదర్శి, చైతన్య భారతి, విజయవాడ–4 చిరునామాకు పంపవలెను.

ఇజ్రాయెల్‌తో శాంతి ఒప్పందం చేసుకొంటే...

ఏ అరబ్ దేశాధిపతినైనా కాల్చివేస్తామని "అల్‌ఫతా" హెచ్చరిక

బీరూట్, మార్చి 11— ఇజ్రాయిల్‌తో శాంతి ఒప్పందం చేసుకొనే ఏ అరబ్ రాజ్య అధిపతినైనా కొద్ది గంటలలో హత్య చేస్తామని పాలస్తీనా గెరిల్లా గ్రూపులలో పెద్దదైన అల్‌ఫతా బెదరించింది.

నిన్న బీరూట్‌లోని అమెరికన్ విశ్వవిద్యాలయంవద్ద విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ అల్ ఫతా కేంద్ర కమిటీ సభ్యుడు శ్రీ హనీఅల్ హస్సాన్ ఈ హెచ్చరిక చేశారు.

ఇది పాలస్తీనా ప్రతిపక్షనోద్యమ విధ్వంసమని, పాలస్తీనా ప్రజలను ఏమంగా పెట్టి ఇజ్రాయిల్‌తో ఒప్పందం చేసుకొనే ఏ అరబ్బు నాయకునినైనా కాల్చివేస్తామని ఆయన చెప్పారు.

సూడాన్ ప్రెసిడెంట్ గస్పార్ నుమేరీ అరబ్ దేశాలలో గెరిల్లా కార్యక్రమాలను అరికట్టడానికి నడుపుతున్న ఉద్యమానికి వ్యతిరేకంగా గెరిల్లా ఉద్యమానికి మద్దతుగా ఈ పథ ఏర్పాటు చేశారు.

తిరువూరులో అక్రమ రవాణా బియ్యం

211 క్వింటాల్సు ఆర్.డి.ఓ. చే పట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 11— తిరువూరులో ఈ నెల ఏడు, ఎనిమిది తేదీలలో రెవిన్యూ అధికారులు నిర్వహించిన దాడులలో 211 క్వింటాల్సు బియ్యంను పట్టివేసి, అనంతరం ఆ సరకులను జాగ్రత్త పరచుటకుగాను అక్కడకు దగ్గరలోనే వున్న ఒక మిల్లుకు పంపారు.

బియ్యంజిల్లకు వెళ్లేదారిలో వున్న ఒక ఇంటిలో దొంగ రవాణాదారులు బియ్యం నిల్వజేసి, తెలంగాణాకు ఎగుమతిచేస్తున్నట్టు అధికారులకు సమాచారం అందింది.

కృష్ణాజిల్లా కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ అధికారుల మేరకు నూజివీడు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ కె. పాలకొండరాయుడు తిరువూరు తాసిల్దారు శ్రీ ఎస్. సుబ్బారావు, గ్రేడ్ సెకండ్ అసిస్టెంట్ శ్రీ వి. రామారావు, నూజివీడు స్పెషల్ తాసిల్దారు శ్రీ ఎస్. కోటేశ్వరరావు పట్టుతులు సహకారంతో దొంగ నిల్వలను చేసిన గిడ్డంగులను ప్రప్రథమంగా స్వాధీనపరచుకొని పీఠ్యపేసి పోలీసులను కాపలాపుంచారు.

దొంగరవాణా చేస్తున్న వ్యక్తులు అధికారులు దాడులు నిర్వహించడంలో అనేక ఇబ్బందులు కలుగచేశారు. అయినా స్థానిక నాయకుల సహాయంతో అతికష్టం మీద అధికారులు దాడులను నిర్వహించి, లైసెన్సును పొందకుండా నిల్వజేసి తెలంగాణాకు ఎగుమతిచేసే సరకులను స్వాధీన పరచుకొనడం జరిగింది.

ఉపఖండం సమస్యల పరిష్కారానికి సమగ్ర ఒప్పందం: భుట్టో సూచన

టోక్యో, మార్చి 11— ఇండియాలో నిర్బంధంలోవున్న పాకిస్తానీ యుద్ధఖైదీల విడుదల సమస్యతోపాటు భారత ఉపఖండంలోని అపరిష్కృత సమస్యలన్నింటి పరిష్కారానికి ఒక సమగ్రమైన ఒప్పందం అవసరమని పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో చెప్పారు.

ఈ విషయం జాపనీస్ పత్రిక షింబున్ నేడు వెల్లడించింది. భుట్టో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూను పత్రిక ప్రచురించింది.

పాకిస్తాన్, ఇండియా, బంగ్లాదేశ్ నాయకుల మధ్య శిఖరాగ్ర సమావేశం జరగాలన్న వాదనను ఆయన వ్యక్తంచేశారు. బహుళ వారి మధ్య సమితి ప్రతినిధిని కూడా చర్చలకు ఆహ్వానించవచ్చునని సూచించినట్టు ఆ పత్రిక వ్రాసింది.

భారత ఉపఖండం దేశాలమధ్య సంబంధాల పెంపుదలను అడ్డంకిగావున్న పెద్ద సమస్య 90 వేల పాక్ యుద్ధ ఖైదీల సమస్యఅని భుట్టో అన్నాడు.

బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించినప్పటికీ వారిని ఇండియా విడుదల చేస్తుందన్న గ్యారంటీలేదని ఆయన అన్నాడు.

సూర్యాపేట దుర్ఘటన

మార్చి 13 వ తేదీన విచారణ సంఘం సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11— సూర్యాపేట కలీనారాయి దుర్ఘటనపై విచారణ జరపవలసివున్న కృష్ణస్వామి కమిషన్ మార్చి 13 న సూర్యాపేటలోను, 26, 27, 28 తేదీలలో హైదరాబాద్‌లోను సమావేశమౌతుంది.

ఈ దుర్ఘటనకు గురయిన వారందరూ కమిషన్ ఎదుట సాక్ష్యం ఇవ్వవలసిందని రాష్ట్ర మజ్దూరు సేవా సంఘం అధ్యక్షుడు శ్రీ ఉమ్మెత్తల కేశవరావు విజ్ఞప్తి చేశారు.

గుంటూరు జిల్లా సంజీవయ్య బ్రిగేడ్ కృషి

గుంటూరు, మార్చి 11— ఆంధ్రకేంద్ర కార్యాచరణ సమితి విజ్ఞప్తి మేరకు గుంటూరుజిల్లా సంజీవయ్య బ్రిగేడ్ ప్రతినిధులు సమావేశమై 60 మంది మొన్న శ్రమయాత్రలు జె. ప్రసన్నకుమార్, జి. గోపాల్, జె. జె. సైమన్, జి. మార్టిన్, అలెగ్జాండర్ ఆధ్వర్యాన బ్రదర్ హాండ్‌లీగ్ శ్రీ బ్రదర్‌వద్ద వేసిన శిబిరంలో సామూహిక నిరాహారదీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.

వీరు జిల్లాలో పర్యటన జరుపుతూ బలహీనవర్గాల యువజనులను, విద్యార్థులను కలసి సభలను ఏర్పాటుచేస్తూ, ఉద్యమాన్ని తీవ్రతరం, పటిష్టంచేసేందుకు కార్యక్రమాలను చేపట్టారు.

సమైక్యతావాదుల రెచ్చగొట్టే చర్యలు

ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి కార్యదర్శి ఖండన

విజయవాడ, మార్చి 11— రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు ఏర్పడుతున్న సమయంలో సమైక్యతావాదులమని చెప్పుకొనే వారు అభివృద్ధి విరోధక శక్తుల వాటున వివిధ ప్రాంతాలలో పథకాలు జరిపి, రెచ్చగొట్టే సంఘటనలు సృష్టిస్తున్నారని ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి కార్యాలయ కార్యదర్శి శ్రీ వి. ఎల్. సుందరరావు నేడొక ప్రకటనలో ఆరోపించారు.

తెనాలి సభలో జరిగిన గుండాయిజాన్ని ఆయన ఖండించారు.

వారికి ప్రజల మీద విశ్వాసంలేదని, వారు ఎక్కడ సభ జరిపినా, ప్రజలు ఎంత మంది హాజరౌతున్నారో, అంతమంది సి. ఆర్. పి. వి భద్రతకు రెచ్చగొడుతున్నారని ఆయన తెలియజేశారు.

గుడివాడలో ఆటోసేన ఏర్పాటు

గుడివాడ, మార్చి 11— ప్రత్యేక ఆంధ్ర సాధనకై ఇక్కడి ఆటోసేనకాలను ఏర్పాటు చేశారు. మొన్న ఇక్కడ ఆటో మొబైల్ వర్కర్సు, యువజనులు, విద్యార్థులు, ఎలక్ట్రికల్ వర్కర్సు సమావేశమై ఈ సేనను ఏర్పాటు చేశారు.

ఆంధ్రోద్యమం పట్ల కేంద్రనాయకుల వైఖరిని వారు విమర్శించారు.

లెజిస్లేటర్లు, ఎం. పి.లు రాజీనామా ఇవ్వాలని వారు కోరారు.

ఉద్యమాన్ని తీవ్రతరంచేయాలని నాయకులకు విజ్ఞప్తిచేశారు.

నాయకులపైన, విద్యార్థులపైన పోలీసులు తప్పుడు కేసులు పెడుతున్నారని వారు విమర్శించారు.

అమరవీరులకు జోహార్లర్పించారు.

సమ్మెచేస్తున్న ఎన్. జి. ఓలను అభినందించారు.

ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు;

అధ్యక్షుడు: శ్రీ కొడాలి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు: శ్రీ దొనేపూడి సత్యనారాయణ, కార్యదర్శి: శ్రీ కొడాలి శేషగిరిరావు, సంయుక్త కార్యదర్శులు: శ్రీ పొట్లూరి వెంకటాచలం, శ్రీ గంజి రాజేంద్రప్రసాద్, షేక్ ఇబ్రహీం బాషా. మరి 10 మంది కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకొన్నారు.

జీవనాక్షం

'చిన్న రాష్ట్రాలలోనే అభివృద్ధి'

ఆంధ్ర జిల్లాలనుంచి రాష్ట్ర ప్రభుత్వాలికికావి. కేంద్ర ప్రభుత్వాలికికావి వెళ్ళే ఆదాయాలికి అనుగుణంగా ఏ విధంగాను ఆంధ్ర జిల్లాలు అభివృద్ధిచెందలేదు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆంధ్ర జిల్లాలను పూర్తిగా నిర్లక్ష్యంచడంవల్ల ప్రాంతీయ అసమానతలు, నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగి ఆంధ్ర ప్రజలలో అశాంతి ఏర్పడినది. విశాఖపట్టణంలో ఉక్కు కార్మాగారానికి ఎంతో ఆందోళనచేయగా శంకుస్థాపన మాత్రం జరిగినది. దీనితోపాటు శంకుస్థాపన జరిగిన సేలం ఉక్కు కర్మాగారం నిర్మాణంకిలో వున్నది. మంగళగిరివద్ద హైర్ల ఫ్యాక్టరీ నిర్మాణానికి రెండు సంవత్సరాలనుంచి పథకం తయారవుతున్నది.

వివిధ జిల్లాలలోని పేటివనరులు పథకాలుకూడా సంవత్సరాల తరబడి కాగితాలమీదనే వుండిపోయాయి. వీటి గురించి పట్టించుకున్న నాయకులు లేరు.

ప్రయివేటుగాగాని, పబ్లిక్ రంగంలో కాని భారీ పరిశ్రమలు ఆంధ్ర జిల్లాలలో లేనే లేవు. ధాన్యాగార మనిపించుతున్న ఆంధ్ర జిల్లాలకు ఒక్క ట్రాక్టరు ప్లాంటుకూడా లేదు.

రాష్ట్రంలో పరిశ్రమల వికేంద్రీకరణ లేనందున ప్రాంతీయ అసమానతలు నిరుద్యోగ సమస్య ఆంధ్ర జిల్లాలలో పెరిగినది.

చిన్న చిన్న రాష్ట్రాల ఏర్పాటువల్ల పరిపాలనాసౌలభ్యంవల్ల ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం పురోభివృద్ధి చెందడానికి తోడ్పడతాయనడంలో సందేహంలేదు 1952 నుంచి ఆంధ్ర తెలంగాణాలు విడివిడి రాష్ట్రాలుగా ఉండివుంటే రెండు రాష్ట్రాలు ఎంతో పురోభివృద్ధి చెంది వుండేవి. పొరుగు తమిళనాడు రాష్ట్రం అభివృద్ధే ఇందుకు ఒక నిదర్శనం.

రాష్ట్రాన్ని విభజించడంవల్ల చాలా చిక్కులు ఏర్పడగలవనే పెద్దలు గత రెండు దశాబ్దాలుగా ఆంధ్ర జిల్లాల అభివృద్ధికి ఏ విధంగా వారు తోడ్పడినది భారతదేశంలో ఆర్థికంగా ఎటిష్టవంతమైన ఆంధ్ర జిల్లాలలో పరిశ్రమలు పట్టణాల అభివృద్ధి ఎందుకు జరుగలేదో దీనికి బాధ్యులెవరో ప్రజలకు వివరించడం కనీసధర్మం.

ఇలాంటి వాయకులవల్లనే గత 20 సంవత్సరాల కాలంలో ధనికులు మధ్యతరగంవారుగా, మధ్యతరగతి పేదలుగా, పేదలు నిరుపేదలుగా, నిరుపేదలు బిచ్చగాళ్ళుగా ఆంధ్ర ప్రజలు తరిగిమిందారు. సమైక్య రాష్ట్రం కావడం ఆంధ్ర ప్రజలను ఇంకా అధోగతి పాలుచేయడానికే దోహదమవుతుంది.

యువతరంలో చైతన్యం వచ్చినది. భావిభారత పురోభివృద్ధికి యువతరం శక్తిపథన లేకుండా కృషిసల్పే మంచిరోజులు వచ్చినాయి. "గరీబీ హటావో"కూడా యువతరం నాయకత్వంలో జరగవచ్చనిస్వార్థపరులవల్ల సాధ్యపడదని ప్రజలకు తెలుసు.

చిన్న రాష్ట్రాలలోనే సోషలిస్టు సిద్ధాంతాలకు అనుగుణంగా పరిశ్రమల అభివృద్ధి విదుద్యోగ నిర్మూలన, ప్రాంతీయ అసమానతలను తొలగించడం, పేదరికాన్ని నిర్మూలించడానికి పరిపాలనా సౌలభ్యం వల్ల సాధ్యపడగలదు.

జాలాది రాఘవేంద్రరావు,
విజయవాడ.

గోదావరి ఆనకట్టకు మరమ్మతులు

దవళేశ్వరంవద్ద గోదావరి నదిమీద 130 సంవత్సరాల క్రితం ప్రముఖ ఇంజనీరు సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన గోదావరి ఆనకట్ట నీటిబారి ప్రమాదకరమైన స్థితిలో వున్నది. గత సంవత్సరం దీని మరమ్మతుల గురించి కేంద్రంనుంచి పీఐయర్ అధికారివచ్చి పరిశీలించి కేంద్రానికి నివేదికను సమర్పించడం జరిగింది.

దీని మరమ్మతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధచూపలేదు. మరమ్మతులు మందకొడిగా కొనసాగాయి. మరమ్మతుల కార్యక్రమం వచ్చే వరదలకాలంలోపల పూర్తి కాకపోతే ఆనకట్ట పూర్తిగా కొట్టుకొనిపోయే పరిస్థితిని ఏర్పడి సస్యశ్యామలమైన గోదావరిడెల్టా మహావిపత్తుకు గురవుతుంది.

డెల్టా రైతాంగం ఇప్పటికే ఎంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వెంటనే ఈ మరమ్మతులను యుద్ధకాలిక ప్రాతిపదికగా చేపట్టవలసి వున్నది.

అనవరం అయితే ఒక "టాస్క్‌ఫోర్సు"ను సరిహద్దుల నుంచి రప్పించి కార్యక్రమాన్ని వరదలు వచ్చేలోగా పూర్తిచేయాలి.

ప్రభుత్వంవాడు ఇందుకు ప్రత్యేక శ్రద్ధవహించి మరమ్మతులను పూర్తిచేస్తారని. గోదావరి డెల్టా రైతాంగాన్ని రక్షించగలరని ఆశిస్తున్నాను.

డి. బాపయ్య,
సివిల్ ఇంజనీరు, లింగోర్టు, గుంటూరు—4.

ఇన్‌స్పెక్టర్ విక్రం

"పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో"

లెజిస్లేటర్ల రాజీనామాలకై విద్యార్థి నాయకుల పత్తిడి

ప్రజలను పెడదారి పట్టించడమేనని ముగ్గురు శాసనసభ్యులు, ఒక ఎం.పి. ప్రకటనలో విమర్శ

విద్యార్థి నాయకులకు యువజన కాంగ్రెసు హెచ్చరిక

శ్రీ బి. వి. సుబ్బారెడ్డిపట్ల చేసిన బెదరింపులు గురించి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10— ప్రత్యేక ఆంధ్ర ఉద్యమ నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఎట్ల విద్యార్థినాయకులు శ్రీ జె. ఆగస్టిన్, శ్రీ ఎం. వెంకయ్యనాయుడు చేసిన బెదరింపుల గురించి యువజన కాంగ్రెసు తీవ్రంగా పరిగణిస్తుందని కృష్ణా జిల్లా యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ టి. వి. రమణమూర్తి, ఆంధ్ర యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ జె. శ్రీరామ మోహనరావు నేడు హెచ్చరించారు.

ఢిల్లీ తర్పల పర్యవసానం తేలేదాకా వేచివుండవలసిందని, శ్రీ బి.వి. సుబ్బారెడ్డి నాయకత్వంలో పరిపూర్ణ విశ్వాసం వుంచవలసిందని వారు ఒక ప్రకటనలో విద్యార్థి నాయకులకు విజ్ఞప్తి చేశారు.

ఈ పరిస్థితులలో విద్యార్థి లోకంలో ఉద్రేకాలను రెచ్చగొట్టవద్దని వారు శ్రీయుతులు ఆగస్టిన్, వెంకయ్యనాయుడులను హెచ్చరించారు.

"కేంద్రం వైఖరి గర్హనీయం"

శ్రీ బి. పాపిరెడ్డి విమర్శ

గుంటూరు, మార్చి 10— మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీల మధ్య చర్చలపై పెటుకున్న ఆశలు అడియాశలు అయాయని రాజ్యసభ సభ్యుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్ర నాయకత్వం సమస్యా పరిష్కారాన్ని జాప్యం చేస్తున్నదని, ఇది గర్హనీయమని ఆయన విమర్శించారు. ప్రస్తుతం గైకొనకుండా జాప్యం చేస్తే ఉద్యమం దానంతట అది అణగిపోగలదని ప్రధాని భావిస్తున్నట్టు కానవస్తున్నదని ఆయన అన్నారు. ఆమె అలా భావించిన పక్షంలో తీవ్ర అసంతృప్తి చెందవలసి వుంటుందని శ్రీ పాపిరెడ్డి పేర్కొన్నారు. కేంద్ర నాయకులతో శ్రీ బి. వి. సుబ్బారెడ్డి చర్చలు విఫలం కావడంతో విద్యార్థులు, యువజన నాయకులు ఎంతగా ఆందోళన చెందుతున్నారో వారి ప్రకటనలను బట్టి తెలుసుకొనవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి శ్రీ బి.వి. సుబ్బారెడ్డివంటి తన సహచరులపట్ల గౌరవం చూపకుండా ఆమె ఆంధ్రుల సుహృద్భావాన్ని ఎలా అపకరించగలదు? అని శ్రీ పాపిరెడ్డి ప్రశ్నించారు.

సమైక్యతావాదులమని చెప్పుకొనే కొంత మంది ఉద్యమాన్ని వెన్నుపోటు పొడవడానికి యత్నిస్తున్నారని ఆయన చెప్పారు. ఇది తిరిగి హింసాకాండకు దారితీయగలదని శ్రీ పాపిరెడి పేర్కొన్నారు.

వేర్పాటువాదుల నాయకత్వంలో ఏర్పడిన గందరగోళంవల్ల ఏర్పడిన ఎదిస్థితిని విని యోగించుకొనడానికి ఇహూలా వారు ప్రయత్నిస్తూ వుండవచ్చునని ఆయన చెప్పారు.

శ్రీ విశ్వనాథం, శ్రీ లచ్చన్నగార్లకు విజ్ఞప్తి

ఉద్యమాన్ని బలహీనపరిచే ప్రకటనలు చేయరాదని శ్రీ తెన్నేటి విశ్వనాథం, గొతు లచ్చన్నగార్లకు విజ్ఞప్తిచేస్తూ, అట్టి ప్రకటనలు సమైక్యతావాదులు బలపడడానికి మాత్రమే తోడ్పడగలవని ఆయన చెప్పారు.

తుపాను తర్వాత ఈ ప్రాంతాన్ని అందోళన ముగిసినట్టుగా ప్రధాని భావించరాదని, ఆమె అలా భావించిన పక్షంలో ఉద్యమం నక్సలైట్స్ వంటి తీవ్రవాదుల చేతులలోకి పోగలదని శ్రీ పాపిరెడ్డి హెచ్చరించారు.

భవిష్యత్తులో ఆంధ్రలో ఎటి విధ్వంస కాండ జరిగినా అందుకు ప్రధాని బాధ్యత వహించవలసివుంటుందని చెబుతూ, దేశాన్ని అట్టి ప్రమాదం నుంచి కాపాడడానికి ప్రధాని సత్వరమే చర్యలు గైకొనాలని ప్రధానికి శ్రీ పాపిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎ. శ్రీరాములు

హైదరాబాద్, మార్చి 10— ప్రభుత్వ ప్రెస్ ఆంధ్రోద్యోగుల సంఘం, సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడుగా శాసనసభ్యుడు శ్రీ ఎ. శ్రీరాములు ఎన్నికయ్యారు.

ఈ కింది కార్యవర్గాన్ని కూడా ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు.

ప్రధాన కార్యదర్శి: శ్రీ డి. రామారావు. అసిస్టెంటు సెక్రెటరీ: శ్రీ పి. బి. అనంగారాచారి. కోశాధికారి: శ్రీ పి. వి. హనుమంతరావు.

ఆకాశవాణిలో అసత్య వార్తలు

తెనాలి సభ వివరాలపై ముగ్గురు లెజిస్లేటర్ల ఖండన

తెనాలి, మార్చి 11— శాసనమండలి సభ్యులు శ్రీ కె. రోశయ్య, శాసన సభ్యులు శ్రీ యడ్లపాటి వెంకటరావు, శ్రీమతి డి. ఇందిర ఒక సంయుక్త ప్రకటనలో ఇలా అన్నారు:

"నిన్నటిదినం తెనాలిలో జరిగిన సమైక్యవాదుల బహిరంగసభ జరుగకముందే సాయంత్రం 6.05 గంటలకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంనుంచి ప్రాంతీయ వార్తలలో బహిరంగసభ జరిగినట్టు సభలో శ్రీమతి భవనం జయప్రద తదితరులు ప్రసంగించినట్టు వార్తలు వినిపించడం తెనాలి పౌరులకు ఆశ్చర్యకరంగా వున్నది. 7.05 గంటలకు చెప్పిన వార్తలు కూడ అబద్ధాలు పుట్టతప్ప వేరుకాదు. ఉద్రేగింపుదాటులు అధికారులను కలవనుకుని ఎట్టి ఘట్టాలనను సమర్పించవలసివోయినా, ఘట్టాలను సమర్పించినట్టు చెప్పడం జరిగినది.

ఆకాశవాణి అంధాలపుట్టగా తయారైనదని చెప్పడానికి వేరొక నిదర్శనం అక్కర లేదు. ఆకాశవాణి, హైదరాబాద్ స్టేషన్ డైరెక్టరు ఈ విషయమై విచారణ జరిపించాలని కోరుతున్నాం.

అలాగే తెలంగాణ తెనాలి పరిసర ప్రాంతాలలో జరిగిన సమైక్యతావాదుల సభల వార్తల యదార్థాన్ని మరుగునపరచి, అబద్ధాలను రేడియోద్వారా ప్రచారం చేయడం తీవ్రంగా గర్హిస్తున్నాము."

ఢిల్లీ విమానాశ్రయంలో 20 మంది సాంకేతికేతర ఉద్యోగులు పనిలో చేరిక

న్యూఢిల్లీ, మార్చి 11—ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన సుమారు 20 మంది సాంకేతికేతర ఉద్యోగులు ఢిల్లీ విమానాశ్రయంలో పనిలోకి చేరినట్టు తెలుస్తున్నది. ఎయిర్ ఇండియా సంస్థ ఉద్యోగుల సంఘం, బొంబాయిలో ఎదిహేనుమంది అధికారులను సస్పెండ్ చేసినందుకు నిరసనగా నిరవధికంగా సమ్మెచేయాలని పిలుపు ఇచ్చింది. అయినా ఢిల్లీలో వీరు పనులలో చేరారు.

గత గురువారంనాడు అధికారులను సస్పెండ్ చేసినట్టు ప్రకటించిన కొద్ది గంటలలోనే సమ్మె ప్రారంభమైంది.

సిటీ బుకింగ్ ఆఫీసులో ఒక ట్రాఫిక్ అసిస్టెంట్ పనికి హాజరైనట్టు తెలుస్తున్నది.

ఢిల్లీ విమానాశ్రయాలు సుమారు 450 మంది సాంకేతికేతర ఉద్యోగులు వున్నారు.

వచ్చే అయిదు, అరు సంవత్సరాలలో పదవీ విరమణ చేసే ఉద్యోగులకు ఇస్తామని చెప్పే పథకాన్ని గురించి తమిళనాడు గృహనిర్మాణాల బోర్డు పరిశీలిస్తున్నట్టు మార్చి 10 వ తేదీన రాష్ట్ర శాసనసభకు సమర్పించిన సమీక్షాపత్రంలో తెలియజేశారు.

'రాష్ట్ర విభజన సమస్యపై ప్రధానిదృక్పథంలోమార్పు'

విజయవాడసభలో పార్లమెంటుసభ్యుడు ప్రొఫెసర్ మధుదండావతే వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 11— ప్రస్తుత మంలో ప్రధాన మంత్రి సమైక్య రాష్ట్రం మినహా మరొకటిలేదని చెప్పినా ఇప్పుడు ఆమె దృక్పథం మారిందని ఆంధ్ర సమస్య విషయంలో ఆలోచిస్తానని చెప్పడమే ఆమె లోచ్చిన ముఖ్య మార్పు అని పార్లమెంటు సభ్యుడు, ప్రొఫెసర్ మధూండావతే నేటి మధ్యాహ్నం కృష్ణలంక విద్యార్థి, యువజన సమాఖ్య, మహిళా మండలివారి ఆధ్వర్యాన మహిళల సదస్సులో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఆంధ్రోద్యమంలో పాల్గొనే కార్యకర్తలు పోరాటాన్ని ఉధృతంచేస్తే విజయాన్ని సాధించడం తథ్యమని అన్నారు. నాయకులు ఢిల్లీ యాత్రలను విరిపివేసి ఉద్యమంలో పాల్గొనేటట్టు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అవసరం అయితే శ్రీమతి ఆయిణా అపాలియే స్వయంగా ఆంధ్ర ప్రాంతం వచ్చి ఉద్యమాన్ని నిర్వహించగలదని ఆయన సూచించారు.

ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన ముల్కీ రూల్సు బిల్లు ఆంధ్రులను తెలంగాణావారిని విడదీయడానికే ఉపయోగింపగలదని అన్నారు.

ముల్కీ సవరణ బిల్లు ఒక విచిత్రమైన జంతువని ఈ బిల్లును ఆంధ్ర, తెలంగాణా ప్రాంతీయులు ఎవ్వరూ ఆమోదించడంలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కనక విడిపోతే ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలు అభివృద్ధి చెంది, పురోగమించగలవని ఆయన పేర్కొన్నారు.

ప్రత్యేక రాష్ట్రంకోసం ఆహుతిఅయిన శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మమాత్రం నేటి పరిస్థితులదృష్ట్యా ప్రత్యేక రాష్ట్రాన్ని మాత్రమే కోరుతూవుంటుందని. అందుకు ఎవ్వరూ సందేహపడనక్కరలేదని అన్నారు.

ఒకే భాష మాట్లాడే హిందీ ప్రాంతాన్ని అయిదు రాష్ట్రాలుగా విభజిస్తే తెలుగున్నర కోట్లుగల తెలుగుభాష మాట్లాడేవారికి రెండు రాష్ట్రాలు ఏర్పాటు చేస్తే తప్పేముందని ఆయన ప్రశ్నించారు.

ఆంధ్రుల కోర్కె సముచితమైనదని, రెండు రాష్ట్రాలను కోరడంలో తప్పేమీ లేదని అన్నారు. ఆంధ్రోద్యమాన్ని నిర్వహించేది ఏ ఒక్కపార్టీ నాయకుడు కాదని లక్షలాది ప్రజలు మాత్రమేనని. నేడు ఆంధ్రలో నిర్వహింపబడేది ప్రజా ఉద్యమం తప్ప, భూస్వాములది కాదని ప్రధాని ఇందిరా గాంధి అవగాహన చేసుకొనాలని ఆయన అన్నారు.

అంధ్ర రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రారంభోత్సవం ఉద్యమాలకు ప్రధాని ఇందిరా గాంధి తప్పకుండా వస్తుందని, ఆమె చెప్పే కల్లబొల్లి మాటలు విని ఎవరూ మోసపోకూడదని "కరీబీహటావో" విషయం ఏమి చెప్పారు, ఎప్పుడు నిర్మూలిస్తారు అని విలేకరులు ఆయన కోరారు.

గాంధేయహత్యుని దండి సత్యాగ్రహంలో తీసిన ముందుకువచ్చారని. నేడు ఆంధ్రలో తీసిన ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని అన్నారు.

ఆంధ్రలో శ్రీలు, రైతు, జస్టులు, విమానాల రాకపోకలకు అవరోధం కలిగిస్తూ వుంటే ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఆంధ్ర ఉద్యమంపట్ల నిర్లిప్తంగా వుండడం సముచితం కాదని ఆయన పేర్కొన్నారు.

ఆహార ధాన్యాల టోకు వ్యాపారం

కేంద్రం నిర్ణయంపట్ల వ్యాపారస్తులసదస్సు ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 11— గోధుమ, బియ్యం టోకువ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం పట్ల అఖిలభారత ఆహారధాన్యాల వ్యాపారస్తుల సంఘాల సమాఖ్య ప్రత్యేక సదస్సు తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది.

ఈ సదస్సుకు దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి వేలాది ఆహారధాన్యాల వ్యాపారస్తులు హాజరయ్యారు.

సదస్సులో ఒక తీర్మానం రూపంలో తమ భావాలను వ్యక్తం చేశారు.

ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా మార్చి 23 వ తేదీన దేశవ్యాప్తంగా హర్తాళ్ జరపమని సదస్సు పిలుపు ఇవ్వవచ్చు.

"ప్రధాని విధానాలను బలపరచండి"

పేద ప్రజలకు కేంద్ర మంత్రి శ్రీ వెంకటస్వామి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

కరీంనగర్, మార్చి 11—దేశంలో పేద ప్రజలు, బడుగువర్గాల అభ్యున్నతికై "అర్థిక విప్లవానికి" కార్యక్రమాలు చేపట్టిన శ్రీమతి గాంధి నాయకత్వాన్ని పూర్తిగా బలపరచాలని హరిజనులు, గిరిజనులు, బలహీనవర్గాలవారు, కార్మికులకు కేంద్ర కార్మికశాఖ సహాయమంత్రి శ్రీ జి. వెంకటస్వామి విన్న వవేదన విజ్ఞప్తి చేశారు

కరీంనగరం జిలాలో వారిత్రామిక పరిధిలోని అంతర్గాం, రామగుండం, గోదావరిఖని మొదలైన బొగ్గు బి.ఎస్.టి.యు సి. అనుబంధ సంఘాలు ఏర్పాటుచేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ వెంకటస్వామి పై విజ్ఞప్తి చేశారు.

కేంద్ర కార్మిక సహాయ మంత్రిగా నియమితులైనందుకు ఆయనను అభినందిస్తూ జరిగిన సభకు గైదు బహిరంగసభలకు వేలాది సంఖ్యలో కార్మికులు, హరిజనులు, బడుగు వర్గాలవారు పాల్గొన్నారు.

పేద ప్రజలు అర్థికంగా బలపడినప్పుడే దేశ స్వాతంత్ర్యంలో పరిపూర్ణత వుంటుందని, అనాడు మహాత్మా గాంధి చేపట్టిన కార్యక్రమాలను సఫలం చేసేందుకు ప్రధాని శ్రీమతి గాంధి చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ, శ్రీ వెంకటస్వామి, బి. ఎస్. టి. యు. సి. రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ టి. గోవిందసింగ్, మరికొందరు కార్మిక నాయకులు ప్రసంగాలు చేశారు.

శ్రీ వి. టి. ఎం. అరెస్టుకు జంటనగరాల విద్యార్థి ఘోరం నిరసన

హైదరాబాద్, మార్చి 10— విద్యార్థి నాయకుడు శ్రీ వి. టి. ఎం. ప్రసాద్, టీచర్స్‌గిల్డ్ అధ్యక్షుడు శ్రీ రాజగోపాలరావులను నిన్న విజయవాడలో అరెస్టు చేయడాన్ని జంటనగరాలలోని ఆంధ్ర విద్యార్థుల ఫోరం నేడు గర్హించింది.

ప్రధాని దండి గ్రామం పయనం

బరోడా, మార్చి 11—చరిత్రాత్మకమైన దండి గ్రామానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చేటి, ఉదయం హెలికాప్టర్‌లో ఇక్కడనుంచి బయలుదేరి వెళ్ళారు. దండి సత్యాగ్రహం 43 వ వార్షికోత్సవంలో పాల్గొనటానికి ఆమె అక్కడకు వెళ్ళారు. ఆమె వెంట గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ పనక్యామ్‌ఓజా కూడా వున్నారు.

శేఖరరావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ కొండేటి సత్యం, సహాయ కార్యదర్శి: శ్రీ పిల్లి పుల్లయ్య.

రాష్ట్ర జిల్లా అధికారులవద్దకు ప్రతినిధి వర్గాన్ని పంపి, ఆంధ్రోద్యమంలో కలిగిన నష్టాన్ని వివరించి తగు సహాయం పొందడానికి నిర్ణయించారు.

తెనాలిలో సమైక్య వాదుల దురాగతాలు

విచారణ జరిపించాలని ముగ్గురు లెజిస్లేటర్ల విజ్ఞప్తి

తెనాలి, మార్చి 11— శాసనసభ్యులు శ్రీమతి డి. ఇందిర, శాసనమండలి సభ్యులు శ్రీ యడ్లపాటి వెంకట్రావు, శ్రీ కె. రోశయ్య ఒక సంయుక్త ప్రకటనలో ఇలా అన్నారు:

"తెనాలిలో నిన్న జరిగిన సమైక్యతావాదుల ఊరేగింపుపై నాటుబాంబులు ఎడి అయిదుగురు వ్యక్తులు గాయపడిడం పట్ల మా విచారాన్ని వ్యక్తంచేస్తున్నాము. ప్రజాస్వామ్యంలో ఎవరిభావాలమేవాడు పృష్టంగా ప్రకటించుకునే అవకాశం వుండితీరాలి. దానికి ఎవరూ విఘాతం కల్పించరాదు.

"సమైక్యవాదులు ఊరేగింపుగా బయలు దేరి గాంధి చౌక్‌లో జరిపిన పొరకలిని తీవ్రంగా గర్హిస్తున్నాం. గాంధి చౌక్ సెంటరులో ఆంధ్రుల ప్రియతమ నాయకుడు స్వర్గీయ వీరకాకాని విగ్రహాన్ని సమైక్యతావాదులు ముక్కముక్కలుగా చేశారు. విగ్రహాన్ని మూర్ఖంగా ముక్కలు చేయగలిగారే కాని, ఆయన పవిత్ర ఆశయాన్ని ఆంధ్ర ప్రజల హృదయాంతరాలాలనుంచి తొలగింపలేదుగదా!

అదే సెంటరులో ఒక కూల్ డ్రింక్సు షాపును, రేడియో షాపును వారు ధ్వంసం చేశారు.

పట్టణంలోని ఒక లాడ్జింగు హౌస్‌ను కూడా ధ్వంసం చేసి, ఫర్నిచరు, తదితర పరికరాలకు నిప్పు పెట్టారు.

రాష్ట్ర శాసనసభ నాయకులు శ్రీ టి. రామాదాస్యులు ఇంటిపై దాడిచేసి, ఇంటిలోని ఫర్నిచరు, గృహ పరికరాలను, ధాన్యమును ఒకచోట కుప్పగాపెట్టి, పెట్రోలు పోసి నిప్పు పెట్టారు.

ఒక బట్టల దుకాణం కూడా పాక్షికంగా నాశనం చేశారు. అనేక ఇతర దుకాణాదారులు భీతావహులై తమ తమ దుకాణాలను మూసుకొని పారిపోయారు. ఇదంతా పోలీసుల సమక్షంలో జరగడం ఆశ్చర్యకరంగా వుంది. పోలీసు అధికారులు సమైక్యతావాదుల వెంటవుండి ఈ విధ్వంసకాండను విరోధించేందుకు కనీసప్రయత్నం చేయకపోగా, ఆత్మరక్షణ కోసం పెనుగులాడుతున్న దుకాణదారులను పోలీసులు దాపమాడారు

మూడు రోజులనుంచి దాదాపు తెనాలిలో మకాంపెట్టిన పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎం. వి. భాస్కర్ ఎదంతా జరిపిందారవి చెప్పక తప్పదు.

జిల్లాలోని అన్ని ప్రాంతాలనుంచి రమారమి రెండు వేలమంది వివిధ రకాల పోలీసుల బలగాన్ని సమీకరించి, తెనాలి పట్టణాన్ని ఒక మిలిటరీ క్యాంపుగా మార్చివేసి సమైక్యతావాదుల మీటింగు పేరుతో ఇంత హైరా కలిగి జరిపించిన పనత జిల్లా పోలీసు అధికారి శ్రీ భాస్కర్‌కు తప్ప మరెవరికీ దక్కదు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమం తెనాలిలో గత నాలుగు మాసాలుగా ఎంతో మహోధృతంగా కొనసాగుతున్నా సమైక్యతావాదులపై దౌర్జన్యం జరిపిన సంఘటనఒక్కటి కూడా లేదు. పైపెచ్చు సమైక్యతావాదులు లోగడ శ్రీ రామాదారి ఇంటిపై దాడిచేయడమేగాక, ప్రత్యేకవాదుల సైకిళ్ళు ఊరేగింపుపై ప్రభవరి 24న మారణాయుధాలతో చేశారు.

తెనాలిలో ప్రశాంతతను భగ్నం చేస్తూ సమైక్యవాదులు చేస్తున్న అరాచకాలను ఎప్పటికప్పుడు జిల్లా, రాష్ట్ర అధికారుల దృష్టికి తెస్తూనే వున్నాము.

రాష్ట్ర ప్రభుత్వం ఈ సంఘటన లన్నింటిపై ఒక క్రమశిక్షణ విచారణ జరిపి చిత్తశుద్ధిగా ప్రవర్తించిన అధికారులపై తగు చర్య తీసుకొనవలసినదిగా కోరుతున్నాము."

శ్రీ శ్రీనివాసులురెడ్డి.
శ్రీ గుజ్జుల గంగాధరరెడ్డిల ఖండన

"నిన్న తెనాలిలో సమైక్యవాదుల ప్రదర్శన సందర్భంలో శ్రీ కాకాని వెంకటరత్నం విగ్రహాన్ని పగులగొట్టడం క్షమార్హం కాదు సమైక్యవాదులు శాంతికాముకులమని చెప్పుకుంటూ, శ్రీ కాకాని విగ్రహాన్ని పగులగొట్టినందుకు ఆంధ్ర జాతి సిగ్గుతో తలవంచుకొనవలసి వుంది సమైక్యవాదులు డబ్బు దిగుమతిచేసుకుంటూ ఇటువంటి కార్యక్రమాలకు పూనుకోవడం. ప్రత్యేక రాష్ట్ర వాదులను పురికొల్పడమే కాగలదు

సమైక్యతావాదులైన లెజిస్లేటర్లు వారి వారి పదవీయోగ్యతలకు పోళ్ళి ప్రజాభిప్రాయాన్ని మన్నించాలని కోరుతున్నాము. రెండు వేల లోపు హాజరైన తెనాలి సభను పదివేల మందికిపైగా హాజరైనట్టు చిత్రీకరించడం హాస్యాస్పదం. మాజీ మంత్రి రాజారాం తెనాలి హింసాకాండకు అవ్యక్తం వహించడం సిగ్గు చేటు"

వీరిద్దరు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ పై విధంగా తెలిపారు.

ఉద్యోగులు తిరిగి విధులకు హాజరు అవుతారన్న వదంతులు ఖండన

హైదరాబాద్, మార్చి 10— ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియేట్ పైప్రింటులు, సెక్రెటరీ గ్రూప్ సంఘం కన్వీనర్ శ్రీ కె.ఎస్.ఎస్. మూర్తి, ఆంధ్ర శాస్త్రీయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. ప్రసాదరావు మార్చి 15 నుంచి ఆంధ్ర ఉద్యోగులు తిరిగి విధులకు హాజరౌతారన్న వదంతులను ఖండించారు.

ఉద్యమాన్ని వ్యతిరేకిస్తున్న స్వార్థపర శక్తులు ఈ వదంతులను వ్యాపింప చేశాయని వారు ఆరోపించారు.

ఇకనుంచి ఉద్యమానికి యువతరానిదేనాయకత్వం

వృద్ధ నాయకులు తప్పుకోవాలని విజయవాడ సభలో తీర్మానం

విజయవాడ, మార్చి 11— "ప్రస్తుతం ఆంధ్రోద్యమానికి నాయకత్వం వహిస్తున్న వివిధ పార్టీలకు చెందిన వృద్ధ నాయకులు వెనుదొంగి యువతరానికి ఉద్యమం కార్యభారాన్ని అప్పగించడవలసిందిగా" నేడిక్కడ అభ్యుదయవేదిక అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి మురళీమోహన్ ఆంధ్రోద్యమం పందర్భంగా అరెస్టు అయి విడుదలయిన పందర్భంగా అయిన గౌరవార్థం ఏర్పాటుచేసిన సభ ఒక తీర్మానంలో వృద్ధ నాయకత్వానికి విజ్ఞప్తిచేసింది.

"ఇక్కడ సూర్యారావుపేట ప్రగతివికేతన్ ఆవరణలో ఈ సభ శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. నేటి పరకు సాగిన ఉద్యమాన్ని సమీక్షించాడు.

సభలో పర్వశ్రీ కొడాలి దామోదరయ్య, డాక్టర్ ఎం. డి. రామారావు, రాపు బ్రహ్మం, వి. వి. కృష్ణారావు, కె.వి.ఎస్. ప్రసాదరావు, పచ్చిపులుపు వెంకట సుబ్బారావు, ఆర్. ఎస్. రాయలు, గడ్డం నాంచారయ్య, ఆర్. ప్రభాకరాచారి, అబ్దుల్ రహమాన్ ప్రభృతులు ప్రసంగిస్తూ ఆంధ్రోద్యమాన్ని అప్రతిహతం చేయవలసిన ఆవశ్యకతను వివరించారు.

శ్రీ గొట్టిపాటి మురళీమోహన్ తమ డైలు అనుభవాలను వివరించారు. లోలోతు ఆధ్యుదయ వేదిక ప్రధాన కార్యదర్శి శ్రీ అప్పుమిల్లి పూర్ణచంద్రరావు స్వాగతం పలికారు. డాక్టరు ఎస్. వి. కృష్ణారావు ప్రవేశపెట్టిన పెక్కు తీర్మానాలను సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

దేశ ఆంతరంగిక భద్రత చట్టంక్రింద అరెస్టయిన వారందరిని తక్షణమే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వపై ఇరిగి బండిందాడు. వికెటింగ్‌ల పందర్భంగా పోలీసుల దుడుకు ప్రవర్తనను ఖండించారు. అవెంట్లీని రద్దుపరచి, ఎన్నికలు జరపాలని కోరారు.

విజయవాడలో ఆంధ్రోద్యమాన్ని తీవ్రతరం చేయడానికి మరింత బాధ్యత చూపవలసినదిగా శ్రీ యలమంచిలి చంద్రశేఖర్, శ్రీ గొట్టిపాటి మురళీమోహన్‌లను అభ్యుదయవేదిక అడిగింది.

గుంటూరు జిల్లా, తెనాలిలో నిన్న సమైక్యతా వాదులైన కాంగ్రెసువారు వీరకాకాని విగ్రహాన్ని విధ్వంసం జేసినందుకు ఈ సభవారు తమ ఆగ్రహావేశాలను వ్యక్తం చేస్తూ ఇట్టి చర్యలు సమైక్యతావాదుల ఉనికికి ప్రమాదం తెచ్చిపెట్టగలవని హెచ్చరిస్తూ ఇటువంటి దౌర్జన్య చర్యలను మరి సహించబడవని ఆంధ్ర ప్రజలందరకు ఈ సభవారు విజ్ఞప్తి చేశారు.

మరికొందరు ఉద్యోగులు పనులకు హాజరు

వైద్య, ఆరోగ్య శాఖలలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11— సమ్మె చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులలో కొందరు పనులకు హాజరైనట్టు ప్రభుత్వం చేసినప్రకటన యథార్థం కాదని ఒకవైపు ఎన్ జి.ఓ. నాయకులు ప్రకటిస్తుండగానే, మరొక వైపు మరికొందరు ఉద్యోగులు విన్న పనులలో చేరారు.

విన్న పనులలో చేరినవారిలో వైద్య, ఆరోగ్య శాఖలలో పనిచేసే ఉద్యోగులు కూడా వున్నారు.

జాతీయ తత్వరగా తేల్చకపోతే, దైవందిన జీవితంలో దారలకు, ఇబ్బందులకు తాము తటుకోలేమని అనేకమంది ఉద్యోగులు నాయకత్వంపై వత్తిడి తెస్తున్నారు.

ఉద్యోగుల త్యాగాలు, పట్టుదలతో మరికొద్ది రోజులు సమ్మె కొనసాగించినట్లయితే సత్ఫలితాలు పొందగలరని ఎన్. జి. ఓ.ల సంఘం అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారావు వ్యక్తిగతంగా చాల మంది ఉద్యోగులకు చెప్పారు.

సమ్మె ప్రారంభమై మూడు నెలలు గడిచిన తర్వాత కొద్దిమంది ఉద్యోగులకు మాత్రం సంఘంద్వారా ఆర్థిక సహాయం. చిత్తూరు సరఫరా జరిగినట్టు తెలిసింది.

ఈరోజు మరికొందరికి సహాయంచేసేందుకు ఏర్పాటు అవుతున్నాయి. పరిస్థితిని సమీక్షించేందుకు మరికొంతకాలం సమ్మె కొనసాగించవలసిన అగత్యం కోర్కె చెప్పేందుకు ఈ నాయుంత్రం ఉద్యోగుల సంఘాల సంయుక్త కార్యాచరణ సంఘం సభ్యులు ఎన్. జి ఓ కార్యాలయంలో సమావేశం జరిపారు.

ఈరోగా పరీక్షలు బహిష్కరించాలని, బెదిరించిన తెలంగాణా ఎయిడెడ్ కళాశాలల అధ్యాపకులు తమ విధులను రద్దుచేసుకున్నారు.

వారి కోరికలలో ఒకటైన ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించేటట్లు ప్రభుత్వం గత రాత్రి అంగీకరించింది.

కేంద్ర బడ్జెట్టులోని ఎన్నుల ప్రతిపాదనలు ఆర్థిక, సాంఘిక రంగాలలో అభివృద్ధి మరింత కుంటుపడుతాయని పాలక కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నాథక్ అని చెప్పినట్టు న్యూఢిల్లీ వార్త.

విజయనగరంలో 25 మంది అరెస్టు

పికెటింగ్ జరిపినందుకు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, మార్చి 11.నిన్న ఇక్కడ స్టేట్‌బ్యాంకు, ఆర్. ఎం. ఎస్. కేంద్ర పోస్టాఫీసులవద్ద దాదాపుగా పికెటింగ్ జరిపిన 25 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో విద్యార్థులు, ఎన్. జి. ఓ. లు, ఒక లేడీడాక్టర్, శాసనసభ్యుడు కూడా వున్నారు.

మహిళల ఉరేగింపు

వేలాది మహిళలు ప్రత్యేక ఆంధ్రను కోరుతూ నేడు పెద్ద ఊరేగింపు జరిపారు.

పరుగుపాడు యువకుని అరెస్టు

చీరాల, మార్చి 11— ఇక్కడకు పడమానవున్న పరుగుపాడుకు చెందిన ఆంధ్రోద్యమ కార్యకర్త మహమ్మద్ భాషా అనే యువకుని గతనెల 28 వ తేదీన చీరాల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రామస్వామి అంతరంగిక భద్రతాచట్టం క్రింద అరెస్టుచేసి వెంటనే నెల్లూరు జైలుకు పంపారు.

శ్రీ పి. వి. ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

శ్రీ పి. వి. బి. ఎస్. టి. యు. సి. రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ టి. గోవిందసింగ్, శాసనసభ్యులు శ్రీ చేకూరికాశయ్య, శ్రీ ఎస్. కె. వెంకటేశం, జి. జి. శ్వర్ ప్రభృతులు. గోదావరిఖని పోలీసులకు చేరగానే, స్థానిక కార్మికులు ఘనమైన స్వాగతం ఇచ్చి, సుమారు వైలు పొడవున ఊరేగించి, బహిరంగ సభకు తీసుకువచ్చి సన్మానం జరిపారు.

ఊరేగింపులో మం. బహిరంగ సభలోను ప్రజలు మధ్యమధ్య ఇందిరా గాంధికి, తదితర నాయకులకు జై కొట్టారు.

"దేశం ముక్కలుఅయ్యే విధంగా బయలు దేరిన ప్రాంతీయ సమస్యలను, తదితర సమస్యలను పరిష్కరించడం శ్రీమతిగాంధి తదితర దేశనాయకుల చేతిలో వున్నది."అని శ్రీ పి.వి. అన్నారు.

ప్రస్తుతం ఢిల్లీలో శ్రీమతి గాంధిలో, శ్రీ వి. వి. తదితర నాయకులు జరుపుతున్న సంప్రతింపులను శ్రీ పి. వి. ప్రస్తావించి, "ప్రస్తుత సమయంలో ఆ సమస్య గురించి ఎక్కువగా మాట్లాడడం మంచిది కాదు. ఆమె మాటమీద మాకు నమ్మకం వుంది"

ప్రభుత్వ రంగంలోని ఆఫీసర్ల సమాఖ్య

ఏర్పడనున్నట్టు స్టేట్‌బ్యాంకి సూపర్‌వైజరి ఉద్యోగుల సంఘం అధ్యక్షుని వెల్లడి

హైదరాబాద్, మార్చి 10— జాతీయం చేయబడిన బ్యాంకులు, రైల్వే, రంతితపాలా శాఖ తదితర ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న ఆఫీసర్ల సమాఖ్య త్వరలో ఏర్పడుతుందని స్టేట్ బ్యాంకి సూపర్‌వైజింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఇ. కె. ఠాకూర్ తెలియజేశారు.

ఎటువంటి సర్వీసు భద్రత లేకుండా ప్రభుత్వ రంగంలోని సంస్థలలో సుమారు రెండు లక్షలమంది ఆఫీసర్లు పనిచేస్తున్నారని అన్నారు.

ఈ ఉద్యోగులకు మూడు నెలల నోటీసు ఇచ్చి ఉద్యోగాలనుండి ఉద్వాసన చెప్పవచ్చు నని వారికి జరిగే అన్యాయాలను చెప్పకొని న్యాయం పొందడానికి కనీసం కోర్టు రక్షణ కూడా లేదని ఆయన పేర్కొన్నారు.

విజాతికి ప్రభుత్వ రంగంలోని దిగువ తరగతి ఉద్యోగులకు పెక్కు చట్టాల రక్షణ వున్నందువల్ల ఆఫీసర్లకంటె వీరికే భద్రత బాగావుందని శ్రీ ఠాకూర్ వ్యాఖ్యానించారు.

సోమవారం నుంచి తలపెట్టిన సమ్మెను ఉపసంహరిస్తూ స్టేట్‌బ్యాంకి సూపర్‌వైజింగ్ అధికారుల విర్ణయాలకిగలకారణాలను వివరిస్తూ, స్టేట్‌బ్యాంకి చైర్మన్ శ్రీ తల్వార్ ఒక లేఖ వ్రాస్తూ, సూపర్‌వైజరి సంఘం వత్తుడు తమ కోర్కెల విషయంలో సమ్మెకు నోటీసు ఇచ్చే స్వేచ్ఛ వున్నదని అంగీకరించినట్టు శ్రీ ఠాకూర్ పేర్కొన్నారు.

సమ్మెలో పాల్గొనినందుకు దేశంలోని వివిధ ప్రాంతాలలో గల 112 మంది ఆఫీసర్లకు జారీచేసిన సంజాయిషీ నోటీసులను కూడా చైర్మన్ ఉపసంహరించుకొన్నారు.

సిడ్నీలో భూకంపం

సిడ్నీ, మార్చి 10— సిడ్నీ నగరంలోను, పరిసర ప్రాంతాలలోను భూమి సుమారు 15 సెకండ్లపాటు కంపించేవరకి తెల్లవారు జామున నిద్రమందారపై వున్న వేలాది ప్రజలు ఒక్క ఉదుటున కంగారుగా లేచి బయటకు పరుగులు పెట్టారు.

బిల్డింగులు బాగా వూగాయి.

రామానగరంలో దొమ్మి : ఒకని మృతి

హరిజనులలో కొట్లాట పలితం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఇందిరు, మార్చి 10— దిని తాలూకా రామానగరం హరిజనవాడలో నిన్న సాయంత్రం జరిగిన దొమ్మిలో గాయపడిన ఎది మందిని నే డిక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

శ్రీ బలుసుపల్లి సుబ్బయ్య నేడు చని పోయాడు. శ్రీ వి. గురవయ్య పరిస్థితి ప్రమాదకరంగా వుంది. శ్రీ వి. బాలస్వామి కూడా ఆసుపత్రిలో వున్నాడు. మిగిలిన ఏడుగురికి చికిత్సచేసి పంపారు.

పోలీసుల సమాచారం ప్రకారం ఆదే గ్రామానికి చెందిన కంట్ల బాలస్వామి, మరొక అగ్రకుల హరిజన మద్దాయిలు గొడ్డళ్ళు, గిడ్డవడిగలు, కర్రలతో బలుసుపల్లి సుబ్బయ్యను కొట్టారని. అతని కుటుంబీకులు అడ్డంపడ్తే వారిని కూడా కొట్టారని పోలీసులు చెప్పారు.

బలుసుపల్లి సుబ్బయ్య రెండవ కోడలు శ్రీమతి పున్నమ్మ అనే ఆమెతో మద్దాయి అయిన దాసి వెంకటేశు అనే అతను ఏవిధ లేశిన అక్రమ సంబంధంతో వున్నపుడు ఆమె మరది చూచి అతనిని కొట్టాడని, ఆ కోపంతో పై మద్దాయిలు క్షణగ్రాతులు ఇంటి పైబడి కొట్టారని పోలీసుల కథనం.

చల్లపల్లి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి.వి. కృష్ణారావు, ఇందిరు డి. పై. ఎస్.పి. పి. వి. సత్యరాయణ ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతున్నది.

శ్రీ మండలికి అవనిగడ్డలో స్వాగతం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఇందిరు, మార్చి 10—

శ్రీమండలి వెంకట కృష్ణారావు అవనిగడ్డ వచ్చినపుడు అపూర్వ స్వాగతం లభించింది. ప్రతి ఇంటికి వెళ్ళి శ్రీ మండలి పరామర్శించారు. రేపు మరికొన్ని గ్రామాలకు వెళ్ళనున్నారు.

సోమవారంనాడు ఆర్.టి.సి. బస్సుల బంద్

సోమవారం ఆర్.టి.సి. బస్సులు నడవకుండా పికెటింగ్‌లు జరపాలని. ప్రయాణీకులు తమ ప్రయాణాలను రద్దు చేసుకోవాలని కృష్ణాజిల్లా ఆంధ్ర ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ వడ్డి రంగారావు కోరారు.

కేంద్ర అసెంబ్లీలో సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ కె. ఎ. శరరామదారతి మార్చి ఎని మిదవ తేదీన మాట్లాడుతూ, తమ రాష్ట్రంలోని మిశ్రమ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి పార్టీ పెంటరీ పద్ధతులను మాత్రమే కాక ఆందోళన విధానాలను కూడా అవలంబించగలమని ప్రకటించినట్టు కొ జీ కోడ్ వార్త.

రాష్ట్ర విభజనను ప్రకటించడంలో విలంబన

ప్రధాని పై ఖరిపట్ల తెలంగాణా విద్యార్థుల విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11— తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం సంయుక్త మండలి నే డిక్కడ శ్రీ ఎ. ఆలోక్‌కుమార్ అధ్యక్షతన సమావేశమై ఆంధ్రప్రదేశ్ విభజనను ప్రకటించడంలో ఆలస్యం చేస్తున్నందుకు ప్రధాని పై ఖరిని విమర్శించింది.

విభజన విషయంలో ఇంకా విలంబన చేస్తే మండలి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఈ నెల చివరి వారంలో పార్లమెంటు ఎదుట నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభిస్తారని ఒక తీర్మానంలో పేర్కొన్నారు.

శ్రీకాకుళం పరిషత్తు టీచర్లకు వేతనాలు

కలెక్టరుకు నాయకుల విజ్ఞప్తి

శ్రీకాకుళం, మార్చి 11— జిల్లా పరిషత్తు ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించేందుకు ఏర్పాటు చేయాలని శ్రీకాకుళం జిల్లా టీచర్స్ గిల్డ్ వత్తుడు శ్రీయుతులు ఎం. సత్యం, ఎం. రామకృష్ణారావు, ఎ. ఎస్. ఆర్. వి. రమణమూర్తి, ఎస్. టి పి. వి. కూర్మాజాద్యులు, జిల్లా కలెక్టరు, పరిషత్తు అధ్యక్షులను కోరినట్టు గిల్డ్ అధ్యక్షులు తెలియజేశారు. ఇందుకు అవసరమైన వర్కులు వెంటనే తీసుకోగలమని వారు హామీ ఇచ్చారు.

డిసెంబరు, జనవరి నెలలలో ఉపాధ్యాయులు సమ్మెలో లేరని, ఆ కాలంలో వేతనాలు చెల్లించేందుకు ఏర్పాటుచేసే విమిత్తం తన కార్యదర్శితో మాట్లాడుతానని పరిషత్తు అధ్యక్షులు తెలిపారు.

జిల్లాలో సమ్మెపరిస్థితిని సమీక్షించే విమిత్తం గిల్డ్ కార్యవర్గ సమావేశం రేపు జరుగుతుంది.

అగ్ని ప్రమాదంలో 15 ఇళ్ళు దగ్ధం

ముకుందపురంలో దుర్ఘటన

కొత్తగూడెం, మార్చి 11— ఇల్లెందు తాలూకా ముకుందపురంలో మొన్న మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో 15 ఇళ్లు, రెండు గడ్డివాములు తగులబడిపోయాయి. సుమారు 30 వేల రూపాయల ఆస్తినష్టమని అంచనా.

ప్రమాదానికి కారణం నిర్లక్ష్యంగా సిగరెట్టుకాల్చి పారవేయడమేనని తెలుస్తున్నది.

ఇల్లెందునుంచి వార్త తెలియడంతో నే కొత్తగూడెం తహసీల్దారు, అగ్నిమాపక అధికారి శ్రీ ఎన్. వెంకయ్య తమదళంతో వెళ్ళి మంటలను ఆర్పివేశారు.

42 కుష్ఠువ్యాధి కుటుంబాల మృతి

ఆహారం, వైద్య చికిత్స కొరత కారణంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, మార్చి 11— ఆహారం, వైద్య చికిత్స కొరతవల్ల 42 కుష్ఠు వ్యాధి పీడితులైన కుటుంబాలవారు మరణించినట్టు రాష్ట్ర కుష్ఠు సేవాసంఘం గౌరవాధ్యక్షులు, నెల్లూరు జిల్లా డి. ఎమ్. కె. అర్గనైజర్ నూరుద్దీన్ తెలిపారు.

కుష్ఠువ్యాధి పీడితులకు పాసుబాటి తెలియజేశారు.

జై ఆంధ్ర ఉద్యమానికి మద్దతుగాను, కుష్ఠువ్యాధి పీడితుల ఇబ్బందులు తొలగించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు సత్యాగ్రహం జరపాలని నిర్ణయించారు.

ఒంగోలులో 18 మంది అరెస్టు

ఒంగోలు, మార్చి 11—

ఒంగోలులో బస్టుమాస్టర్ తన విధులకు హాజరుకాకుండా నిరోధించినందుకు మొన్న 18 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

కమ్యూనియల్ టాక్సు నిర్బంధమని చెప్పుకుని మోటారు శకటాలను అడ్డు దిడ్డు వసూలు చేస్తున్నందుకు ఒంగోలులో నలుగురు కొత్త ఉద్యోగులను అరెస్టు చేశారు.

అరెస్టు అయినవారు: శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు (సానిస్ సర్వర్), శ్రీ నరసింహారావు (క్లర్కు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు మార్కాపురం), శ్రీ ఇస్మాయిల్ బేగ్ (అడిషనల్ జుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఒంగోలు.)

ప్రపంచవ్యవహారాల భారతీయ మండలి విజయవాడ శాఖ

విజయవాడ, మార్చి 11— ప్రపంచ వ్యవహారాల భారతీయ మండలి విజయవాడ శాఖ అధ్యక్షులుగా డాక్టర్ ఎస్. వెంకటనారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీ పి.ఎస్. సుందరరావు, శ్రీ ఎమ్. సురేష్, కార్యదర్శిగా శ్రీ మిన్నికంటి వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఎస్. శంకర్ ఎన్నికయారు.

విశ్వవిద్యాలయాలలో బోధన ఛాయగా హిందీని త్వరగా ప్రవేశపెట్టాలని హిందీ దాస మిట్టాడే రాష్ట్రీయ ప్రతినిధుల సభ నిహారను చేసినట్టు న్యూఢిల్లీ వార్త.

సమాధి స్థలం కోసం ప్రధానికి విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఇందిరు, మార్చి 10— స్థానిక మున్సిపల్ కార్యదర్శి శ్రీ ఎం. ఐ. దాపు భారత ప్రధాని ఇందిరకు నేడు ఒక టెలిగ్రాం పంపుతూ ఈ ఫిబ్రవరిలోగా ప్రత్యేక రాష్ట్రం ప్రకటించాలని కోరారు.

ప్రత్యేక రాష్ట్రం ప్రకటించకపోతే ఢిల్లీలో తన సమాధికోసం రెండు గజాల స్థలం మంజూరు చేయవలసిందిగా కోరారు.

రాజీనామాపట్ల శ్రీ పి. రంగారెడ్డి వైఖరి

కడప, మార్చి 10— తన రాజీనామా వల్ల ఆంధ్రప్రాంతం ప్రజలందరు రాష్ట్ర విభజనవాదుల వర్గంలోకి రాగల్గితే రాజీనామా ఇవ్వడానికి సిద్ధంగా వున్నానని రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ పి రంగారెడ్డి ప్రత్యేక ఆంధ్ర ఉద్యమవాదులకు తెలియజేశారు.

ఇక్కడకు సమీపంలోని పకీరాపల్లిలో సుమారు రెండు వందలమంది ఆందోళన కారులు నుద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్ర విభజన సమస్యపై శాసనసభలో పెక్కుమంది ప్రతినిధులు రాజీనామా చేయకుండా వుండగా, తన రాజీనామా ఆందోళనకారుల ప్రయోజనానికి ఏ విధంగా దోహదం చేసుందని అడిగారు.

"జై ఆంధ్ర" అనవలసిందని ప్రధర్శకులు పట్టుబట్టినా అలా అనడానికి నిరాకరించారు.

ఈ దశలో తాను అలా అనడం సమంజసం కాదని, విభజన జరిగితే ఆంధ్రులకు ప్రయోజనం సిద్ధిస్తుందని వ్యక్తిగతంగా తనకు నమ్మకం కలిగినప్పుడే తాను ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతానని అయన స్పష్టంచేశారు.

శాసనసభ స్పీకర్‌గా తాను నిష్పక్షపాతంగా ప్రత్యేక రాష్ట్రవాదులు, సమైక్యతావాదులతో మాట్లాడుతానని శ్రీ రంగారెడ్డి అన్నారు.

వివిధ సమస్యలపై రాయలసీమ ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని అవసరమైతే కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపుతానని అయిన అన్నారు.

రాయలసీమ నెల్లూరు జిల్లాలో దుర్భిక్ష పరిస్థితులను తెలుసుకొనడానికి శ్రీ రంగారెడ్డి పర్యటిస్తున్నారు.

"శ్రీ రాజగోపాలరావు అరెస్టు అక్రమం"

సి. ఆర్. రెడ్డి కాలేజి సిబ్బంది నిరసన

ఏలూరు, మార్చి 10— ఏలూరు సి. ఆర్. రెడ్డి కళాశాల సిబ్బంది ఈ కింది ప్రకటన చేసింది.

"విజయవాడపట్టణ కార్యాచర ణసమితి కార్యదర్శి, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర పశ్చిమ విద్యాలయ అసుబంధ కళాశాల అధ్యాపక సంఘకార్యదర్శి, ఆంధ్రయూనివర్శిటీ సెనేట్ మెంబర్, ఏలూరు కళాశాల అధ్యాపకులు అయిన శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావును అంతరంగిక భద్రతా చట్టం పేరుతో అక్రమంగా అరెస్టు చేయడంపట్ల మా తీవ్ర నిరసనను తెలియజేస్తున్నాము.

ప్రత్యేక ఆంధ్రోద్యమం ప్రశాంతంగా సాగుతున్న ఈ సమయంలో కట్టి అక్రమపు అరెస్టులు ప్రజానీకాన్ని, ముఖ్యంగా విద్యార్థులకాన్ని ఉద్రేకపరుస్తాయని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము.

ఖమ్మంలో నీటి ఎద్దడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, మార్చి 11— గత కొద్ది రోజులుగా ఇక్కడ మంచినీటి ఎద్దడి విపరీతంగా పెరిగిపోయింది.

మునిసిపాలిటీవారు ఒకపూట రెండు గంటలు మాత్రమే ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నారు.

మార్చినెల ప్రారంభంలోనే ఇంత తీవ్రమైన పరిస్థితి ఏర్పడితే ముందు ముందు ఎప్రిల్, మే నెలలలో మంచినీటి పరిస్థితి మరింత దారుణంగా వుంటుందని ప్రజలు భయపడుతున్నారు.

దాదాపు ప్రతి సంవత్సరం ఎర్పడే ఈ నీటి ఎద్దడిని ఎదుర్కొనడానికి శాశ్వత ఏర్పాట్లు చేయవలసిని పాలకులు కోరుతున్నారు.

పశ్చిమ గోదావరి సోషలిస్టు పార్టీ కన్వీనరు నియామకం

ఇందిరు, మార్చి 11— పశ్చిమ గోదావరి జిల్లా సోషలిస్టు పార్టీ కార్యనిర్వహణ సమితి కన్వీనర్‌గా తాడేపల్లిగూడెం పట్టణ కార్యనిర్వహణ సమితి అధ్యక్షులు శ్రీ మెండు నరసింహారావును రాష్ట్ర సోషలిస్టుపార్టీ కన్వీనరు శ్రీ తూమాటి దాల కోటేశ్వరరావు నియమించారు.

కార్యనిర్వహణ సమితికి ఇతర సభ్యులను కొత్తగా చేసుకునే అధికారాన్ని శ్రీ మెండు నాగేశ్వరరావుకు ఇచ్చారు.

తిరుపతిలో ప్రత్యేకాంధ్రరాష్ట్రి నిర్మాణాన్నికోరుతూ టెయిలర్ల సంఘంవారు జరిపిన ఊరేగింపు దృశ్యం

సమ్మె కొనసాగింపుకు ఉపాధ్యాయుల నిర్ణయం

విజయవాడ, మార్చి 10— ఆంధ్ర టీచర్స్ కార్యాచరణ సమితి నేటి సాయంత్రం శ్రీ కాకాని టీచర్స్ గిల్డ్ హాల్లో శ్రీ పి. వీరారామరెడ్డి అధ్యక్షతన సమావేశమై సమ్మె కొనసాగించాలని నిర్ణయించింది.

ఆంధ్ర టీచర్స్ కార్యాచరణ సంఘం ఆదేశం మేరకు సమ్మె కొనసాగించాలని ఉపాధ్యాయులకు ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

వివిధ జిల్లాలలోని కలెక్టర్లు తమంత తాముగా పాఠశాలలను మూసివేసిన కాలపరిధి, అంతకు ముందు చెల్లించవలసిన బకాయిలను వెంటనే అధ్యాపకులకు చెల్లించవలసిందిగా జిల్లాకలెక్టర్‌లను కోరుతూ ఒక తీర్మానం చేశారు.

శ్రీ రాజగోపాలరావు అరెస్టుపట్ల నిరసన

అనుబంధ కళాశాల అధ్యాపకుల సంఘం కార్యదర్శి శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావు అరెస్టుపట్ల తీవ్ర నిరసన తెలియజేస్తూ ఒక తీర్మానం ఆమోదించారు.

విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా అధ్యాపకులు కాయకష్టపులా కృషి చేయగలరని తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఈ కమిటీ హామీ ఇచ్చింది.

ఈ సమావేశంలో శ్రీయుతులు కొల్లూరి కోటేశ్వరరావు, ఎం. గిరిధరరావు, పి. భుజంగరావు ప్రభృతులు ప్రసంగించారు.

జాతీయ ఉపాధ్యాయ సంఘం తరపున శ్రీ పుల్లాభొట్ల శ్రీరామమూర్తి, ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ పరిషత్ తరపున శ్రీ మారెళ్ళపూడి వీరభద్రరావు, ప్రభుత్వ అధ్యాపక సంఘం తరపున శ్రీ కె. నరసింహారావు, ప్రధానోపాధ్యాయ సంఘం తరపున శ్రీ శంకర కృష్ణమూర్తి, గుంటూరు జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం తరపున శ్రీ ఎ.ఎస్. మల్లిఖార్జునరావు, ఎయిడెడ్ నాన్-టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ తరపున శ్రీ కె. ఉమామహేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా టీచర్స్ గిల్డు తరపున శ్రీ ఎ.పి. హనుమంతరావు, కృష్ణాజిల్లా టీచర్స్ గిల్డు తరపున శ్రీ కామూరి చంద్రశేఖరరావు, కృష్ణా జిల్లా జాతీయ ఉపాధ్యాయ సంఘం తరపున శ్రీ పిల్లా వెంకటేశ్వరరావు ప్రభృతులు చర్చలలో పాల్గొన్నారు.

ఆంధ్ర టీచర్స్ యాక్షన్ కమిటీప్రధాన కార్యదర్శి శ్రీ వరదనేటి ప్రభాకరరావు వందన సమర్పణ చేశారు.

గుంటూరు జిల్లా టీచర్స్ అడ్‌హాక్ కమిటీ సమావేశం

గుంటూరు, మార్చి 10— ఆంధ్ర టీచర్స్ యాక్షన్ కమిటీ విజయవాడలో మార్చి 10 వ తేదీన సమావేశమై ఉపాధ్యాయుల సమ్మె కొనసాగింపు విషయంలో చేసిన తీర్మానాన్ని సమీక్షించుటకుగాను జిల్లా అడ్‌హాక్ కమిటీ సభ్యులు, ఇతర కార్యదర్శుల సోమవారం పొద్దుపోయిన తరువాత మూడు గంటలకు గుంటూరు హిందూ కాలేజీలో సమావేశమౌతారని ఆంధ్ర టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం. వి. శేషాచారి ప్రకటిస్తున్నారు.

ప్రభుత్వేతర పాఠశాలల టీచర్లకు సౌకర్యాలు

లోగడ చేసిన వాగ్దానాలు నెరవేర్చాలని విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 10— ప్రభుత్వేతర పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు లిబరైజ్డ్ పెన్షన్ స్కీము, పెంషిన్ గ్రేడు, ఉచిత వైద్య సదుపాయం, తదితర వసతులు కల్పించుటకు ప్రభుత్వం కడచిన సెప్టెంబర్ నెలలోనే వాగ్దానం చేసినప్పటికీ వాటిపై తగిన ఉత్తర్వులు జారీకాలేదని, వెంటనే జారీ చేయాలని శాసనమండలి సభ్యులు శ్రీయుతులు కె. కోటేశ్వరరావు, పి. భుజంగరావు గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్‌ను విన్న ఇక్కడ కలుసుకొని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రలో జూనియర్ కాలేజీలు ప్రారంభించి మూడు సంవత్సరాలు గడిచినా అడ్‌హాక్ రూల్సు తయారుచేసి జారీ చేయనందువల్ల హాటల్లో పనిచేసే అధ్యాపకులకు వేతన నిర్ణయం, ప్రమోషన్, సెలవులు, ఇంక్రిమెంట్లు తదితర వసతులు పొందలేక ఇబ్బందులకు గురవుతున్నారని, కావున తక్షణం అడ్‌హాక్ రూల్సు జారీచేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

"నిరవధికంగా సమ్మె కొనసాగించాలి"

పంచాయితీ ఉద్యోగుల మండలి నిర్ణయం

విజయవాడ, మార్చి 10— మునిసిపల్ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి నేడు గుంటూరులో సమావేశమై సమ్మెను నిరవధికంగా కొనసాగించాలని నిర్ణయించినట్టు కన్వీనర్ శ్రీ ఎం. పి. సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

శ్రీయుతులు ఎం పి. సుబ్బారెడ్డి, పి. దీనయాలు, కె. జి. గుప్తాలతో ఒక సారత్య సంఘాన్ని కూడా ఆ సమావేశంలో ఏర్పరిచారు.

ముజిబ్‌కు జనసంఘం నాయకుని అభినందన

న్యూఢిల్లీ, మార్చి 9— బంగ్లాదేశ్ ఎన్నికలలో ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ పార్టీ అఖండ విజయం సాధించడం పట్ల జనసంఘం ప్రెసిడెంట్ శ్రీ ఎల్. కె. అద్వాని ఒక సందేశం పంపుతూ షేక్ ముజిబుర్‌ను అభినందించారు.

ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య సత్సంబంధాలు అభివృద్ధిని కాంక్షిస్తున్నట్టు ఆయన ఆ సందేశంలో తెలిపారు.

గెజిటెడ్ ఆఫీసర్లకు ఆంధ్రసేన హెచ్చరిక

విజయవాడ, మార్చి 10— మూడున్నర లక్షల ఆంధ్ర ఎన్.జి.ఓలు. నాల్గవ తరగతి సిబ్బంది డిసెంబర్ 7 నుంచి నిరవధిక సమ్మె చేస్తుండగా, ఆలస్యంగా ఉద్యమంలో చేరిన గెజిటెడ్ ఉద్యోగులు సమంకు హాజరు కావడం క్షంతవ్యంకాని విషయంగా భావిస్తున్నట్టు విజయవాడ పట్టణ ఆంధ్రసేన నాయకులు శ్రీయుతులు కొల్లి రాఘవేంద్రరావు, కమ్మరి హన్మన్తప్ప నేడొక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఇప్పటికైనా గెజిటెడ్ ఆఫీసర్లు తమ నిర్ణయాన్ని పునరాలోచించుకొని, మార్చి కొనివత్తంలో వారిని ముక్కోటి ఆంధ్రుల ఆశయ విరోధకులుగా పరిగణించవలసి వస్తుందని పేర్కొంటూ, ముందు జరుగబోవు పరిణామాలను ఎదుర్కొనవలసి వుంటుందని వారు హెచ్చరించారు.

ఆంధ్ర ప్రజాపరిషత్తు కార్యదర్శి ప్రకటన

విజయవాడ, మార్చి 9— హైకోర్టు ఆదేశం ప్రకారం గతరాత్రి ముషీరాబాద్ జైలునుంచి విడుదలయిన ఆంధ్ర ప్రజాపరిషత్తు కార్యదర్శి, ఆంధ్ర వైద్య విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీ యలమంచిలి శివాజీ నేడిక్కడొక ప్రకటనచేస్తూ ప్రస్తుతం ఉద్యమం తప్పనిసరిగానని అనుకోవడం పొరపాటు అని, ఢిల్లీలో ఒక ప్రక్కన చర్చలు, సంప్రదింపులు సాగుతూండడం, ప్రజాధృష్టి కొంత అటు మళ్ళడం దీనికి కొంత కారణంఅని అయితే ఇది తుపానుముందు ప్రశాంతత వంటిది మాత్రమేకాని వేరుకాదని పేర్కొన్నారు.

తక్షణమే రాష్ట్రవిభజన లేదా ఇంకే ప్రతిపాదనైనా ఆంధ్ర ప్రజానీకం అంగీకరించరని అందుకు పిడుగుగా 1974 తదుపరి రాజధానిలో ఉమ్మడి సౌకర్యాలవంటి ఒప్పందాలకు ఎంతటి మహానాయకులు తలవొగ్గినా, ప్రజానీకానికి ఎంత మాత్రం అంగీకరించరని అయిన తమ ప్రకటనలో వివరించారు.

నేతాజీ బ్రిగేడ్ విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 9— ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని ప్రకటించడంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయడం, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆంధ్ర ప్రజల కోర్కెలకు విముఖంగా ఉండడంవల్ల ప్రజానీకంలో కేంద్రప్రభుత్వంపట్ల అవిశ్వాసం పెరిగిపోతున్నదని 'నేతాజీ బ్రిగేడ్' వారు పేర్కొన్నారు.

"నేతాజీ సుభాస్ చంద్రబోసు" నుండి స్ఫూర్తిని గ్రహించి ఆశయసిద్ధికై పట్టుదలను కార్యదీక్షతనుచూపి ఆంధ్రుల ఆశయమైన "ప్రత్యేకరాష్ట్రం" ఏర్పడేదుకు ఆంధ్రులందరు సమైక్యతలో, ఓర్పుతో, అహింసాయుతంగా మెలగవలెనని వీరు కోరారు. ప్రభుత్వ కార్యాలయం వద్ద పికెటింగ్ జరపగా అరెస్టుచేసిన తమ ఆర్గనైజర్‌ను విడుదల చేయవలెనని వీరు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రధానికి లేఖ

పుంటుపాలం, మార్చి 10— ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి రాష్ట్ర విభజన గురించి శ్రీ జి. వెంకటసుబ్బయ్య లేఖ వ్రాశారు.

ఈ లేఖలో ఆయన భారత రాజ్యాంగ వ్యవస్థలో 'రీకాల్' పద్ధతిలేదని ఈ పద్ధతిని అమలు జరిపితే రాష్ట్రవిభజన ఎంతమంది కోరేది శ్రీమతి ఇందిరాగాంధికి స్పష్టంగా తెలియగలదని పేర్కొన్నారు.

వెంటనే రాష్ట్రాన్ని విభజించి కీర్తిని కాపాడుకోవలసినదిగాకూడా ప్రధానికి శ్రీ జి. వెంకటసుబ్బయ్య తమ లేఖలో సూచించారు.

అమరసేన ఆక్షేపణ

విజయవాడ, మార్చి 10— విద్యార్థి నాయకుడు శ్రీ వి. టి. ఎం. ప్రసాద్, శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావులను చేయడాన్ని అండిస్తూ అమరసేన సంస్థాపక అధ్యక్షుడు శ్రీ వి. టి. రావు, కార్యదర్శులు వంగమూడి నటరాజ్‌కుమారి, శ్రీదేవి ఒక సంయుక్త ప్రకటన చేశారు.

మైలవరంలో సభ

విజయవాడ, మార్చి 11— 'ఆంధ్రసేన' అధ్యర్థాన కృష్ణాజిల్లా మైలవరంలో మొన్న జరిగిన సభ జరిగినది. ఆ సభకు మైలవరం ఆంధ్రసేన ఉపాధ్యక్షులు శ్రీ కె. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. 'ఆంధ్రసేన' నాయకులు శ్రీ ఉప్పుపాటి రామకృష్ణ, శ్రీ కమ్మిలి హన్మన్తప్ప సభలో ప్రసంగించారు.

సహాయము స్వేచ్ఛ భద్రత పొదుపు

STATE BANK OF HYDERABAD

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

ఈచితం

అందమైన

బాల్ పాయింట్ పెన్

మీకు నచ్చిన నాలుగు రంగులలో

ప్రతి ఒక 50 గ్రాముల

బ్రూ తో

మీకిష్టమైన బ్రూ ఇన్‌స్టెంట్ కాఫీతో ఒక క్రొత్త బహుమానం.

ఒక 50 గ్రాముల బ్రూ జారును కొని అందమైన

బాల్ పాయింట్ పెన్ మీ డీలరు వద్ద ఉచితంగా పొందండి.

బ్రూ ఇన్‌స్టెంట్ ప్రత్యేకత గలది.

కారణం—బ్రూ మాత్రమే స్ట్రాంగ్ మరియు

కాఫీ సువాసన కలిగియున్నది.

ఈ అవకాశం కొన్ని పట్టణములకు మాత్రమే

బ్రూ— సరసమైన ధరకు

లభించు చిక్కని స్ట్రాంగ్ ఇన్‌స్టెంట్ కాఫీ

Brooke Bond BRU INSTANT COFFEE CHICORY BLEND

O&M 3080A/TEL

12 జిల్లాలలోని లెజిస్లేటర్ల రాజీనామాలకై కృషి

"జై ఆంధ్రసేన" కార్యవర్గం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, మార్చి 11— "జై ఆంధ్ర సేన" కేంద్ర కార్యవర్గం వారు నేనున్న ఇక్కడ సమావేశమై ప్రత్యేకాంధ్రోద్యమాన్ని సమీక్షించారు.

నిరాహారదీక్ష శిబిరాలను నిర్విరామంగా నడుపుతూ, ప్రజలకు ఉద్యమ స్వరూప స్వభావాల గురించి, తత్పరిణామాల గురించి ఎప్పటి కప్పుడు తెలియపరచవలెనని వారు నిర్ణయించారు.

ఇప్పటివరకు కేంద్రప్రభుత్వం పేర్పాటునకు అనుకూలంగా ఏ విధమైన తర్క తీసుకోనందున రాజ్యాంగ ప్రతిష్టంభన ద్వారా ధ్యేయాన్ని సాధించడం కోసం ఆంధ్ర 12 జిల్లాలలోని ఎం.ఎల్.ఎ. ఎం. పి. ఎం. ఎల్. సి. లను రాజీనామాలిచ్చేవరకు అన్నివిధాల తీవ్రంగా కృషిచేయవలెనని వీరు నిశ్చయించారు.

సహాయ నిరాకరణ సక్రమంగా అమలు జరిగేటట్లు చూడవలెనని, ప్రభుత్వం సర్వీసుల నన్నింటినీ నిలిపివేయవలెనని కేంద్రప్రభుత్వం ఆఫీసులవద్ద పికిటింగులు, ఆఫీసుల ఇంటివద్ద పికెటింగ్ జరిపి, ప్రతి రోజూ అధికసంఖ్యలో అరెస్టులయి జైళ్ళను నింపవలెనని వీరు నిశ్చయించారు.

ఉద్యమం కొరకు ఆవిర్భవించిన అన్ని సంస్థలు, సేనలు, వాహినులు, బ్రిగేడ్‌లను కలుపుకొని కార్యక్రమాలను నిర్ణయించుకొని సామూహికంగా కృషి చేయవలెనని ఈ కార్యవర్గం వారు అభ్యర్థించారు.

సారాయి కంట్రాక్టర్లపై తీవ్ర చర్యలు

ఖమ్మంజిల్లా వెనుకబడిన కులాల కాంగ్రెసు నాయకుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, మార్చి 11— సారాయి కల్తీ చేయడంద్వారా మానవ జీవితాలతో చెలగాటమాడుతున్న ఎక్సైజు (కంట్రాక్టర్లను) వారికి సహాయపడుతున్న ఎక్సైజు అధికారులను శిక్షించడానికి తీవ్ర చర్యలు తీసుకోవాలని ఖమ్మంజిల్లా వెనుకబడిన తరగతుల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. సోమయ్య ముదిరాజ్ గవర్నరు సలహాదారుడు శ్రీ కరిన్‌కు విజ్ఞప్తి చేశారు.

మార్యపేట సంఘటనపై విచారణ జరపాలని, మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలనికూడా ఆయన కోరారు.

షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

నాలుగు రోజులు జరిగే ఓపెన్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు కొత్తగూడెం కాంగ్రెస్‌లో సింగరేణి కాలరీస్ డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ ఎం. కె. వి. సుబ్బయ్య నిన్న ప్రారంభోత్సవం చేశారు.

విజయవాడ, కూచిపూడి, రాజమండ్రి, విశాఖ, గుంటూరు, హైదరాబాద్, వరంగల్లు, నెల్లూరు, రామగుండం, మందమర్రి, ఎల్లందులనుంచి ప్లేయర్లు వచ్చారు.

మంచినీటి కొరత

కొత్తగూడెం పట్టణ ప్రజలు నీటికొరత వల్ల ఇబ్బందిపడుతున్నారు. బావులు ఎండిపోయాయి.

ప్రజలు నీటికోసం మైళ్ళతరబడి నడిచి వెళ్ళి తెచ్చుకోవలసి వస్తున్నది.

ప్రభుత్వం తక్షణం నీటికొరత తీర్చడానికి చర్యలు తీసుకుని, కృషి చేయవలసిన పక్షంలో లక్షమంది జనాభాగల ఈ పట్టణం మరింత ఇబ్బందిపడవలసి వుంటుంది.

తాత్కూరు గొమ్ములో అగ్నిప్రమాదం

బూర్గంపాడు తాలూకా తాత్కూరు గొమ్ములో గత ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో 60 ఇళ్ళు కాలిపోయాయి. లక్ష రూపాయల ఆస్తి నష్టమని అంచనా. ఒక ఎద్దుకూడా ఈ ప్రమాదంతో చనిపోయింది.

తహసీల్దారు, వి. డి. ఓ సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్ళి, బట్టలు పంపిణీ చేశారు.

ప్రతి కుటుంబానికి వంద రూపాయల నగదు, పందరూపాయల విలువైన కలప సహాయం చేయాలనుని వారు హామీ ఇచ్చారు.

శ్రీయుతులు గోవయ్య, పి. సుబ్బారావు, కె. వెంకటేశ్వర్లు, పి. రామారావు, మజీద్ పి. సీతారామారావు భాస్కరరావు అనుదేసి బస్సాల చొప్పున బాధితులకు బియ్యం పంపిణీ చేశారు.

బలుసుపాడుగ్రామంలో రిలే నిరాహారదీక్షలు

బలుసుపాడు, మార్చి 11— ప్రత్యేక రాష్ట్ర నాయకుల పిలుపు ననుసరించి బలుసుపాడు గ్రామంలో వెలమాటి చంద్రమౌళీశ్వర ప్రసాదు అధ్యక్షతన ప్రత్యేక ఆంధ్ర యువజన సంఘం ఏర్పడి పరిసర గ్రామాలలో ఊరేగింపుద్వారా సందేశం కలిగించి వెనువెంటనే క్రిందటి నెల 10 వ తేదీ శిబిరం ఏర్పాటుచేసి నిరాహారదీక్షలు ప్రారంభించి ఎది రోజులు రిలే పద్ధతిలో సాగించారు. ఈ దీక్షలో స్త్రీలు, పురుషులు, పెద్దలు, పిన్నలు చాలా ఉత్సాహం కనపరచి పాలుపంచుకున్నారు.

ఈ వారం ఎదిరోజులలో శిబిరంవద్ద రెండు బహిరంగసభలు వెలమాటి రమేశ్ చంద్ర చౌదరి అధ్యక్షతన జరిగినవి. అందు శ్రీయుతులు గంట్యాల రంగారావు, ప్రిన్సిపల్ విశ్వేశ్వరయ్య, జి. ఏ. ఎస్. శర్మ ఉపన్యసించారు. చివరిరోజున యువజన సంఘం వారు బ్యానర్లతో సైకిళ్ళపై ఊరేగింపుగా బయలుదేరి బలుసుపాడు, తక్కెళ్ళపాడు, అమరుమంచి వల్లి, పేరు మహమ్మదుపేట, గంధ్రాయి, మంగోలు, గోపినేని పాలెం, మక్కపేట, చిల్లకల్లు, జగ్గయ్యపేట గ్రామాలు చుట్టి వచ్చారు.

యువజన సంఘానికి ఎన్నికైనవారు: వెలమాటి చంద్రమౌళీశ్వర ప్రసాద్—అధ్యక్షుడు, మందపల్లి వెంకయ్య—ఉపాధ్యక్షుడు, ఆకూపు పిచ్చయ్య—జనరల్ సెక్రటరీ, పసల పూర్ణచంద్రరావు—కార్యదర్శి, పాటిబండ్ల కోటిందరామయ్య—కోశాధికారి.

తిరువూరు మార్చి 11—శ్రీ త్యాగిరాజ స్వామి ఆరాధనోత్సవాలు కృష్ణాజిల్లా తిరువూరులో అయిదు రోజులపాటు శ్రీ త్యాగిరాజ గాన కళాసమితి అధ్యర్యమున జరిగాయి. శ్రీమాన్ కె. రంగాచార్యులు అధ్యక్షతన శ్రీ ఎస్. రామచంద్రరావు నిధికి ప్రారంభం చేశారు.

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, మార్చి 11— "జై ఆంధ్ర సేన" కేంద్ర కార్యవర్గం వారు నేనున్న ఇక్కడ సమావేశమై ప్రత్యేకాంధ్రోద్యమాన్ని సమీక్షించారు.

నిరాహారదీక్ష శిబిరాలను నిర్విరామంగా నడుపుతూ, ప్రజలకు ఉద్యమ స్వరూప స్వభావాల గురించి, తత్పరిణామాల గురించి ఎప్పటి కప్పుడు తెలియపరచవలెనని వారు నిర్ణయించారు.

ఇప్పటివరకు కేంద్రప్రభుత్వం పేర్పాటునకు అనుకూలంగా ఏ విధమైన తర్క తీసుకోనందున రాజ్యాంగ ప్రతిష్టంభన ద్వారా ధ్యేయాన్ని సాధించడం కోసం ఆంధ్ర 12 జిల్లాలలోని ఎం.ఎల్.ఎ. ఎం. పి. ఎం. ఎల్. సి. లను రాజీనామాలిచ్చేవరకు అన్నివిధాల తీవ్రంగా కృషిచేయవలెనని వీరు నిశ్చయించారు.

సహాయ నిరాకరణ సక్రమంగా అమలు జరిగేటట్లు చూడవలెనని, ప్రభుత్వం సర్వీసుల నన్నింటినీ నిలిపివేయవలెనని కేంద్రప్రభుత్వం ఆఫీసులవద్ద పికిటింగులు, ఆఫీసుల ఇంటివద్ద పికెటింగ్ జరిపి, ప్రతి రోజూ అధికసంఖ్యలో అరెస్టులయి జైళ్ళను నింపవలెనని వీరు నిశ్చయించారు.

ఉద్యమం కొరకు ఆవిర్భవించిన అన్ని సంస్థలు, సేనలు, వాహినులు, బ్రిగేడ్‌లను కలుపుకొని కార్యక్రమాలను నిర్ణయించుకొని సామూహికంగా కృషి చేయవలెనని ఈ కార్యవర్గం వారు అభ్యర్థించారు.

16న చీరాలలో "ఆంధ్రసేన" సమావేశం

విజయవాడ, మార్చి 11— రాష్ట్ర "ఆంధ్రసేన" ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. ఎల్. నరసింహారావు ఈ కింది విధంగా తెలియచేశారు:

"ఆంధ్రసేన కేంద్ర కార్యవర్గం సమావేశం 16వ తేదీన చీరాల 'ఆంధ్రసేన' కార్యాలయంలో జరుగుతుంది.

అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, మరి ఇద్దరు సభ్యులు కేంద్ర కార్యవర్గం. పలహారసంఘం సభ్యులు హాజరుకావలసిందిగా కోరుతున్నాను.

పశ్చిమ గోదావరిజిల్లా టీచర్లకు వేతనాలు

కలెక్టర్ హామీ

ఏలూరు, మార్చి 11— శాసనసభ్యుడు శ్రీ ఎస్. మబ్రహ్మణ్యం, శ్రీయుతులు ఎ. పి. శ్రీరామమూర్తి, డి. కామేశ్వరరావు, కె. రాఘవరాజు, ఎం. వి. శేషగిరిరావు మొన్న కలెక్టర్‌ను కలసికొని, ఉపాధ్యాయులకు డి పెండు, జనవరి నెలల వేతనాలు చెల్లించాలని కోరారు.

ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోగలమని కలెక్టరు హామీ ఇచ్చారు. పై నాయకులు జిల్లా విద్యా శాఖాధికారి, పరిషత్ కార్యదర్శులను కూడా కలసికున్నారు.

నాటు బాంబుల కేసులో నిందితులకు బెయిల్ నిరాకరణ

ఇటీవల ఇక్కడ నాటు బాంబులు కలిగి వున్నందుకు అరెసయిన శ్రీయుతులు కె. హనుమంతరావు, కె. పణిబాబు, కె. కృష్ణమూర్తి, బి. హనుమాన్‌సింగ్, ఎస్. ఉదయ శంకరరెడ్డి, వెంకట నారాయణ మూర్తి, కె. రాజేంద్రప్రసాద్, వి. అప్పారావు, పి. ఏడుకొండలు, పి. నారాయణరావులకు బెయిల్ నిరాకరించబడింది.

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం

స్థానిక రోటరీ క్లబ్ 1973—74 సంవత్సరానికి శ్రీయుతులు కె. వి. సుబ్బారావు, టి. నరసింహారావు, కె. శ్రీరామచంద్ర మూర్తి, యు. పాండురంగారావు, వరుసగా అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారిగా ఎన్నికయ్యారు.

గుంటూరు మునిసిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ సంఘం సమావేశం

గుంటూరు, మార్చి 11— పట్టణ మునిసిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ సంఘం మొన్న ఇక్కడ సమావేశమై, విధులకు హాజరు కావాలంటూ శ్రీ డి. ప్రసాదరావు ఉద్యోగులను రెచ్చగొట్టడాన్ని ఖండించింది.

ఆయనను అసోసియేషన్ సభ్యుడిగా తొలగించాలని సమావేశం విన్నయించింది.

మునిసిపల్ మినిస్టీరియల్ ఉద్యోగులు శ్రీ ప్రసాదరావు విజ్ఞప్తులను పాటించవలదని సమావేశం కోరింది. పెక్కుమంది మునిసిపల్ ఉద్యోగులు, టీచింగ్ స్టాఫ్ ఎనులకు హాజరవుతున్నారని ఆయన చేసిన ప్రకటన సత్యదూరమని సమావేశం ప్రకటించింది.



ప్రత్యేకాంధ్ర కోరుతూ ఈ నెల ఏడవ తేదీన గుడివాడలో ఎ. ఎన్. ఆర్. కాలేజీ అధ్యాపక వర్గం. పట్టణ ఎలిమెంటరీ, అప్పర్ ప్రైమరీ, సెకండరీ స్కూళ్ళ ఉపాధ్యాయవర్గం పురవీధులగుండా జరిపిన బ్రహ్మాండమైన ఊరేగింపు

రాష్ట్ర మహిళా సంస్థల సమావేశం

విజయవాడలో 14 వ తేదీన జరపడానికి నిర్ణయం

విజయవాడ, మార్చి 11— ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనకై అంకితమైన 12 జిల్లాలలోని వివిధ మహిళా సంస్థలకు చెందిన ప్రతినిధుల సమావేశం ఈ నెల 14 వ తేదీ ఉదయం 10 గంటలకు బెజవాడ బార్ అసోసియేషన్ భవనంలో జరుగును.

సమావేశానికి 12 జిల్లాలలోని మహిళా సంస్థలు తమ ప్రతినిధులను పంపవలసిందిగా కోరారు.

సమావేశానికి ఆంధ్ర మహిళా కేంద్ర కార్యాచరణసమితి అధ్యక్షులు శ్రీమతి లిల్లి సుందరం, ఆంధ్ర మహిళాసంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పరోజినీదామోదరావు పాల్గొంటారు.

గుడివాడ "జైఆంధ్ర" ప్రచారసమితి సమావేశం

గుడివాడ, మార్చి 11— స్థానిక జైఆంధ్ర ప్రచార సమితి సభ్యులనే దిక్కడ సమావేశమై ఆంధ్రుల కోర్కెను తీర్చడంలో ప్రధాని చూపుతున్న అలక్ష్యాన్ని ఖండించారు. వెంటనే రాష్ట్రం ప్రకటించకపోతే కాంగ్రెసు ఆంధ్రలో తుడిచిపెట్టుకు పోగలదని హెచ్చరించారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రధానితో స్వల్ప వ్యవధిలో జరిపిన చర్చలు ఆశాజనకంగా వున్నాయని ప్రకటించడాన్ని వారు విమర్శించారు. కొద్దికాలంలోనే జరిగిన ఈ చర్చలవల్ల ఏ విధంగా ఆశాజనకంగా వున్నాయో అర్థంకాకుండా వున్నట్టు సమావేశం పేర్కొన్నది. ఈ విధమైన వైఖరి శ్రీ బి. వి. విడనాడాలని సమావేశం హెచ్చరించింది.

రాజకీయనాయకుల జోక్యంవల్ల ఉద్యమం పెడత్రోవన పట్టిందని, వీరు తమ వైఖరిని మార్చుకోవాలని కూడ హెచ్చరించింది. గెజిటెడ్ అధికారులు విధులకు హాజరు కావడాన్ని సమావేశం ఖండించింది. ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని కోరింది.

శ్రీతుమ్మల చౌదరి ప్రకటన

విజయవాడ, మార్చి 11— ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ తుమ్మల చౌదరి ఒక ప్రకటనలో ఈ కింది విధంగా తెలియజేశారు.

"ఆంధ్ర ప్రజల మహోద్యమాన్ని బలపరుస్తూ దేశ వ్యాప్తంగా ప్రదర్శనలు జరపాలని సోషలిస్టుపార్టీ చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని ఢిల్లీలో నిషేధాజ్ఞలు దిక్కరించి 47 మంది సహచరులతో సహా అరెస్టు అయిన సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్‌కు ఆంధ్ర ప్రజానీకం తరపున విప్లవాభివందనములు తెలియజేస్తున్నాను.

"ఆంధ్ర ప్రాంతంలో పొరహక్కులు కాలరాయబడుతున్నాయి. మొత్తం ఆంధ్ర ప్రాంతమంతా ఒక పెద్ద సి. ఆర్. పి. మిలిటరీ శిబిరంగా మారిపోయింది. ఈ పరిస్థితులలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోరి అన్ని పార్టీలు ఆంధ్ర పోరాటాన్ని సమర్థిస్తూ, వదీభవ ఉద్యమాన్ని ప్రారంభించవలసినదిగా విజ్ఞప్తిచేస్తున్నాను."

కసుమూరు ప్రజల వితరణ

కసుమూరు, మార్చి 11— కృష్ణాజిల్లా కసుమూరు కార్యాచరణ సమితివారు సమ్మె చేస్తున్న ఎన్. జి. ఓ.ల సహాయార్థం 58 బస్తాల ధాన్యాన్ని, నాలుగువందల రూపాయల నగదును ప్రజలవద్దనుంచి ఇటీవల స్వీకరించారు. పామర్రు ఫిర్కాస్థాయిలోని 42 మంది ఎన్. జి. ఓ. లకు ఒక్కొక్కరికి 50 కిలోల బియ్యాన్ని పంచాయితీ సర్పంచ్ శ్రీ వెల్లంకి హనుమంతరావు అధ్యర్యమున పంపిణీ చేశారు. మొన్న మరల 183 క్వింటాళ్ళ ధాన్యాన్ని జిల్లా ఎడిషనల్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావుకు అందచేశారు.

సేకరణలో తోడ్పడిన వెద్దలకు సహాయపడిన ప్రజలకు కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ యార్లగడ్డ రామారావు కృతజ్ఞతలు తెలియచేశారు.

డ్యూటీలో చేరిన నర్సుల అపహరణకు యత్నం

సమ్మె కొనసాగింపుకు కర్నూలు ఎన్. జి. ఓ. ల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, మార్చి 11— జనరల్ ఆస్పత్రిలోని నర్సులు డ్యూటీలో చేరారని తెలిసి సుమారు మూడు, నాలుగు వందలమంది ఎన్. జి. ఓ. లు విన్న హాస్పిటల్ ఆవరణలోకివచ్చి, నర్సులను అపహరించుకు పోవటానికి, బెదిరించటానికి ప్రయత్నించినట్టు కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ టి. ఎన్. ఆర్. రావు విలేకరులకు చెప్పాడు.

అక్కడ డ్యూటీలోవున్న సి. ఆర్. పి. స్థానిక పోలీసులు వారిని తరిమివేశారు.

ఆస్పత్రి అధికారులనుంచి సమాచారం తెలియగానే పోలీసు అధికారులు హుటాహుటిని ఆ ప్రాంతానికి వెళ్ళారు. నర్సులు డ్యూటీలోకి వెళ్ళడానికి తగిన ఏర్పాట్లు చేశారు.

నర్సులు డ్యూటీలో చేరారని తెలియగానే ఆస్పత్రి గేటువద్ద, ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి తరువాత శాంతియుతంగా పికెటింగ్ జరపాలనుకొన్నట్టు ఉద్యోగుల సంయుక్త మండలి తెలియచేసింది. సంయుక్తమండలి సభ్యులు మాత్రమే సూపరింటెండెంటుతో మాట్లాడారని తెలియజేశారు.

ఆస్పత్రివద్దనుంచి తిరిగి వస్తుండగా పోలీసులు తమను వెంబడించి, లాఠీఛార్జి చేసి, తరిమినట్టుకూడా వారు తెలియజేశారు.

సంయుక్తమండలి కన్వీనర్ శ్రీ కాశీ విశ్వనాథం, శ్రీ ఎరిమశెట్టి రావు, శ్రీ గోపాల్, మరి అయిదుగురిని పోలీసులు కస్టడీలోకి తీసుకొన్నారని వారు తెలియజేశారు. తరువాత ఎన్. జి. ఓ.ల హోంలో వున్న శ్రీ హనుమంతరెడ్డిని కూడా పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. నిన్నటి మాదిరిగా పోలీసులు ఎన్నడూ ఎన్. జి. ఓ.ల పట్ల అమర్యాదగా ప్రవర్తించలేదని ఎన్. జి. ఓ.లు తెలియజేశారు.

సమ్మె కొనసాగింపుకు ఎన్. జి. ఓ. ల నిర్ణయం

పట్టణ ఎన్. జి. ఓ.లు నిన్న ఇక్కడ జిల్లా పరిషత్తు హాలులో శ్రీ ఎరిమశెట్టి రావు అధ్యక్షతన సమావేశమై రాష్ట్ర సంఘం సమ్మె విరమించమని చెప్పేవరకు సమ్మెను కొనసాగించాలని నిర్ణయించారు.

అవనిగడ్డలో శ్రీమండలి రాకకు నిరసనగా పూర్తి హర్తాళ్

అవనిగడ్డ, మార్చి 11— మాజీమంత్రి ఓయోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేడు అవనిగడ్డకు వచ్చిన సందర్భంగా, ప్రజాభిప్రాయాన్ని మన్నించి ఆంధ్రోద్యమంలో చేరవలసిందిగా కోరుతూ పూర్తి హర్తాళ్ జరిగింది. ఉద్యమ నాయకులు వేలమందికి పైగా మాజీ మంత్రి వ్యతిరేక నినాదాలు చేశారు.

శ్రీ పి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ప్రజాభిప్రాయాన్ని మన్నించని వారు శాసన సభ్యులుగా కొనసాగే హక్కులేదని శ్రీ మండలిని హెచ్చరించారు.

దివిసీమ కార్యాచరణ సమితి అధ్యక్షులు శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు, శ్రీ సనకా రాఘవయ్య, శ్రీ గిద్దె సుబ్బారావు, విద్యార్థి నాయకులు శ్రీ రాంబాబు మాజీ మంత్రి చర్యలను విరిసించారు.

ఆంధ్రోద్యమం ప్రారంభమైన తరువాత మొదటిసారిగా శ్రీ కృష్ణారావు అవనిగడ్డ వచ్చారు.

శ్రీ మండలి కృష్ణారావు భావదేవరపల్లి, పక్కనల్ల వారిపాలెం, నాగాయలంక, పేకనూరు, కొత్తపేట గ్రామాలలోపర్యటించారు.

బందరు టీచర్లచే సమ్మె కొనసాగింపు

బందరు, మార్చి 11— బందరు పట్టణ ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణసమితి ఆదేశానుసారం బందరు పట్టణంలో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రసాధనకై జరుగుతున్న ఉద్యమంలో ఇప్పటివరకూ బాస్యాములుగా వున్న అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు నెలవల అనంతరం గత ఎనిమిదవ తేదీనుంచి సమ్మె చేస్తున్నట్టు కార్యాచరణసమితి కన్వీనర్ శ్రీ టి. పి. ఆర్. వి. కె. తులసిదాస్ తెలియజేశారు.

సమ్మెలో పాల్గొంటున్నందుకు ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

రేపటినుంచి టీచర్లు కార్యాచరణ కమిటీ ఆదేశానుసారం సమ్మె కొనసాగించవలసిందని ఆయన కోరారు.

బందరు కాకాని బ్రిగేడ్

బందరు, మార్చి 11— స్థానిక రాబర్ట్‌సన్‌పేట కోనేరు వద్ద ఏర్పాటైన శ్రీ పొట్టి శ్రీరాములు శిబిరం కాకాని బ్రిగేడ్‌కు అధ్యక్షుడుగా శ్రీ సూరపనేని హృషీకేశవ రంగారావు అనే రంగబాబు, ఉపాధ్యక్షుడుగా శ్రీ అడిగోపుల లక్ష్మణరావు, కార్యదర్శిగా శ్రీ గుత్తా కోటేశ్వరరావు, కోశాధికారిగా శ్రీ బొర్రా వెంకటేశ్వరరావు ఎన్నికైనారు.

ప్రజలనుంచి విరాళాలు సేకరించకుండా సభ్యులే శిబిరాన్ని నిర్వహించాలని తీర్మానించారు.

బహిరంగసభకు శ్రీ డి. వి. సుబ్బరాజు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు విద్యానందం, కోకా నారాయణస్వామి ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ సూరపనేని హృషీకేశవ రంగబాబు వందన సమర్పణం చేశారు.

బందరు రోటేరియన్ల సభ

బందరు, మార్చి 11—"ఆంధ్రప్రదేశ్‌ను రెండుగా విభజిస్తే తొమ్మిది కోట్ల జనాభాకల ఉత్తర ప్రదేశ్‌ను మూడు ముక్కలుగా విభజించవలసి వస్తుందని భయపడి భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆంధ్ర రాష్ట్ర విభజనకు అంకురార్పణ చేస్తున్నారు"అని శ్రీ తుర్లపాటి కుటుంబరావు మొన్న ఇక్కడి గిరి హోంలో జరిగిన రోటరీక్లబ్బు సభ్యుల సమావేశంలో వివరించారు.

క్లబ్బు ప్రెసిడెంటు డాక్టర్ మొగిలిశెట్టి సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు.

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, మార్చి 11— జనరల్ ఆస్పత్రిలోని నర్సులు డ్యూటీలో చేరారని తెలిసి సుమారు మూడు, నాలుగు వందలమంది ఎన్. జి. ఓ. లు విన్న హాస్పిటల్ ఆవరణలోకివచ్చి, నర్సులను అపహరించుకు పోవటానికి, బెదిరించటానికి ప్రయత్నించినట్టు కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ టి. ఎన్. ఆర్. రావు విలేకరులకు చెప్పాడు.

అక్కడ డ్యూటీలోవున్న సి. ఆర్. పి. స్థానిక పోలీసులు వారిని తరిమివేశారు.

ఆస్పత్రి అధికారులనుంచి సమాచారం తెలియగానే పోలీసు అధికారులు హుటాహుటిని ఆ ప్రాంతానికి వెళ్ళారు. నర్సులు డ్యూటీలోకి వెళ్ళడానికి తగిన ఏర్పాట్లు చేశారు.

నర్సులు డ్యూటీలో చేరారని తెలియగానే ఆస్పత్రి గేటువద్ద, ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి తరువాత శాంతియుతంగా పికెటింగ్ జరపాలనుకొన్నట్టు ఉద్యోగుల సంయుక్త మండలి తెలియచేసింది. సంయుక్తమండలి సభ్యులు మాత్రమే సూపరింటెండెంటుతో మాట్లాడారని తెలియజేశారు.

ఆస్పత్రివద్దనుంచి తిరిగి వస్తుండగా పోలీసులు తమను వెంబడించి, లాఠీఛార్జి చేసి, తరిమినట్టుకూడా వారు తెలియజేశారు.

సంయుక్తమండలి కన్వీనర్ శ్రీ కాశీ విశ్వనాథం, శ్రీ ఎరిమశెట్టి రావు, శ్రీ గోపాల్, మరి అయిదుగురిని పోలీసులు కస్టడీలోకి తీసుకొన్నారని వారు తెలియజేశారు. తరువాత ఎన్. జి. ఓ.ల హోంలో వున్న శ్రీ హనుమంతరెడ్డిని కూడా పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. నిన్నటి మాదిరిగా పోలీసులు ఎన్నడూ ఎన్. జి. ఓ.ల పట్ల అమర్యాదగా ప్రవర్తించలేదని ఎన్. జి. ఓ.లు తెలియజేశారు.

సమ్మె కొనసాగింపుకు ఎన్. జి. ఓ. ల నిర్ణయం

పట్టణ ఎన్. జి. ఓ.లు నిన్న ఇక్కడ జిల్లా పరిషత్తు హాలులో శ్రీ ఎరిమశెట్టి రావు అధ్యక్షతన సమావేశమై రాష్ట్ర సంఘం సమ్మె విరమించమని చెప్పేవరకు సమ్మెను కొనసాగించాలని నిర్ణయించారు.

ఏలూరులో వెయ్యిమంది టైలర్ల ఊరేగింపు, సభ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, మార్చి 11— ఇటీవల వెయ్యిమంది పట్టణ టైలర్లు నౌబత్‌ఖాన పుల్‌ద్యానుతో, "జై ఆంధ్ర" నినాదాలతో మృతవీరులకు జోహార్లు. ప్రత్యేక రాష్ట్రం కావాలి అనే నినాదాలు దిక్కుల దిక్కుటిల్లేలాచేస్తూ పురవీధులలో సర్వశ్రీ మారగాని కృష్ణ, బలరామ్, కె. ఎస్. రావు, ఉప్పు వాసారావు అధ్వర్యాన ఊరేగింపు జరిపి మునిసిపల్ ఆఫీసులో పెద్ద బహిరంగ సభను జరిపారు.

బహిరంగ సభ శ్రీ మారగాని కృష్ణ అధ్యక్షతన జరిగినది. సర్వశ్రీ సిరహశెట్టి, శిరిపల్లి, సోమంచి, పిల్లా నారాయణరావు, ఇ. వి. ఎస్. శాస్త్రి డాక్టరు ధర్మారావు ప్రభృతులు మాట్లాడారు. శ్రీ హెచ్. ఎస్. వి. ప్రసాద్ వందనసమర్పణం చేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

నటుని అభిమాన సంఘం

ఏలూరు, మార్చి10— ఇటీవల ఇక్కడ సినీనటుడు కృష్ణ అభిమాన సంఘ కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర కృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. భరద్వాజ్ అధ్యక్షతన సమావేశమై ప్రత్యేకాంధ్ర ఉద్యమాన్ని బలపరస్తూ కృష్ణ దంపతులు మద్రాసులో జరిపిన రిలే నిరాహారదీక్షను ప్రశంసించారు.

ఆంధ్ర ట్యుటోరియల్ కళాశాల అధ్యాపకుల సంఘం విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 11— ఆంధ్ర ట్యుటోరియల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎల్. చిరంజీవరావు ఒక ప్రకటనలో ఈ కిందివిధంగా విజ్ఞప్తి చేస్తున్నారు,

"ట్యుటోరియల్ కాలేజీలు ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం వల్ల మూడు మాసముల నుంచి పనిచేయుటలేదు. ఇందువల్ల వీటిలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు లేకపోవటంవల్ల, కాలేజీలకు ఈ జీతముల కొఱకు తయేగాక భవనముల అద్దెలు, ఇతరసిబ్బంది బత్తులు మొదలైన బాధలతో, ఇక భరించలేని స్థితి ఏర్పడింది.

"ఈ కాలేజీలు కేవలము ప్రయివేటు సంస్థలేకాని ప్రభుత్వమువల్ల రికగ్నైజు కాండి గ్రాంటుద్వారాగాని, మరియే ఇతర సంస్థల ద్వారాగాని ధనసహాయం పొందే స్కూళ్ళుకావు. ఇది పూర్తిగా చదువుకొనే విద్యార్థులు చెల్లించే డబ్బుమీదనే ఆధారపడివున్నాయి. వీటికి ట్యూషన్ ఫీజు వసూలు ఆధారము తప్ప ఏ యితర ఆధారములు లేవని తెలియజేస్తున్నాము.

"వీటిని పబ్లిక్ పాఠశాలలు, కాలేజీలు వలె మూసివుంచితే, విద్యార్థులవల్ల వచ్చే ఫీజులు వసూలు అయ్యే మార్గములు లేవు.

"ఈ కారణాలను పురస్కరించుకొని ఈ రాష్ట్రమంతటా గల ట్యుటోరియల్ సంస్థలు ఈ నెల 14వ తేదీ నుంచి పని చేయుటకు అటంక పరచవలదని రాష్ట్ర విద్యార్థి కార్యాచరణ సమితివారిని, పట్టణ కార్యాచరణ సమితులవారిని కోరుతున్నాము.

"అట్లుగాక ఈ సంస్థలు పబ్లిక్ సంస్థలతోపాటు నిరవధికంగా మూసివుంచవలసిన ఒత్తిడి కలిగేటట్టయితే ఈ సంస్థలలో పనిచేయుచున్న సిబ్బందికి జీతములు, ఇంటి అద్దె తగిన ఖర్చులు ఎదుర్కొనుటకు తగిన ఆర్థిక సహాయమును మా సంఘమునకు అందించే ఏర్పాటు చేయవలసినదని కోరుతున్నాము."

కొత్తగూడెంలో ఆర్. టి. సి. ఉద్యోగుల ప్రదర్శన

ఎరియరుచెల్లించాలని కోరుతూ

కొత్తగూడెం, మార్చి 11— వేతన సవరణను సంబంధించిన ఎరియర్లు ఈనెల 25వ తేదీలోగా చెల్లించాలని కోరుతూ మూడువేలమంది ఆర్. టి. సి. ఉద్యోగులు మొన్న బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరిపారు.

ఈ ప్రదర్శనకు ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ నాయకత్వం వహించింది.

సెంట్రల్ యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ పి. కృష్ణమూర్తి, డిపో కమిటీ కార్యదర్శులు, యూనియన్ నాయకులు ప్రసంగించారు.

తణుకు - హైదరాబాద్ ఆర్. టి. సి. సర్వీసు

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నుంచి హైదరాబాదుకు, తాడేపల్లిగూడెం, నల్లజర్ల, ద్వారకా తిరుమల, చింతలపూడి, పత్తిపర్రి, ఖమ్మం, సూర్యాపేట మీదుగా ఆర

హైదరాబాద్‌లో పాల వినియోగదారులకు కొత్త గుర్తింపు కార్డులు

డెయిరీ జనరల్ మేనేజరు వివరణ

హైదరాబాద్, మార్చి 11— పాలగుర్తింపు కార్డులకు తోడు, ఏప్రిల్ మొదటి తేదీనుంచి పాలబూత్‌ల వద్ద రోజువారీ కార్డులు ఇచ్చే విషయం పరిశీలనలో వుందని హైదరాబాద్ డైరీ జనరల్ మేనేజరు తెలియజేశారు.

పాల వినియోగదారులు 1973-74 సంవత్సరానికి, మార్చి 31 వరకు చెల్లే పాల గుర్తింపు కార్డులను తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్డులు ఉచితంగా ఇస్తారని కూడా ఆయన తెలిపారు.

గుర్తింపు కార్డులను ఇచ్చే సమయం లోపే రోజువారీ కార్డులుకూడా దిగువ తెలిపిన కేంద్రాలలో ఇస్తారని ఆయన చెప్పారు.

మిల్క్ కమిషనర్ ఆఫీసు, హైదరాబాద్ డైరీ, లాలాపేట, వార్డు ఆఫీసులు - కాంతి సినిమా, రామకోటి, కింగ్‌కోటి, ఎస్.ఎ.సి.లు ముస్లిం జంగ్‌పాల్, అంజపూర్, గోపాలపురం.

"ఆంధ్రోద్యమంలో స్త్రీలు మరింతగా పాల్గొనాలి"

సామర్లకోట సభలో విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, మార్చి 11— పామర్రు ఎం. ఎల్. ఎ. శ్రీమతి గౌరు కమలాదేవి మొన్న తూర్పుగోదావరి జిల్లాసామర్లకోటలో పట్టణ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన జరిగిన మహిళల బహిరంగసభకు అధ్యక్షతవహిస్తూ నాలుగు నెలల పోరాటం వల్ల ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక నైరాశ్యం చెందుతున్న పురుషులలో ధైర్యాన్ని పెంపొందిస్తూ తమ బిడ్డాపాపలతోపాటు స్త్రీలు ప్రత్యేక ఆంధ్రోద్యమంలో సమధికోత్సాహంతో పాల్గొనవలెనని విజ్ఞప్తిచేశారు.

తాము ఎన్నికలలో పోటీ చేసినప్పుడు తడా భార్యా బిడ్డలను వదులుకు ఊరేగింపులకు వంపిన చాలమంది ధనవంతులు ఇంతటి ఆంధ్ర మహోద్యమాన్ని ఏమాత్రం పట్టించుకోవడంలేదని రాజమండ్రి మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి ఆరోపించారు.

ఇంతకాలంగా విస్తృతంగా ఆంధ్రలో ఉద్యమం కొనసాగుతున్నా ఆంధ్రుల ఏకైక వాంఛను ప్రస్ఫుటంగా దేశంలోని అన్ని ప్రాంతాలవారికి చెప్పుకొనేందుకు ఢిల్లీలో నేటికి కార్యాలయం లేదని ఆమె నాయకుల అవ్యవస్థ కార్యనిర్వహణ వినాశాన్ని తీవ్రంగా విమర్శించారు.

ఆంధ్ర మహిళాసేన అధ్యక్షురాలు శ్రీమతి కె. వి. రమణమ్మ ఉపన్యసిస్తూ ఏనాడో స్తంభించిపోయిన రాష్ట్ర ప్రభుత్వంతోపాటే కేంద్ర ప్రభుత్వం యంత్రాంగాన్ని కూడా ఆంధ్రలో స్తంభింపచేయవలె నన్నారు.

కుమారి కాకాని అరుణా శేషు ప్రసంగిస్తూ నెలల తరబడి ఉద్యమాన్ని కొనసాగించేజట్టుచేసి ప్రజలను ప్రజలపై రెచ్చగొట్టే చర్యలను పుట్టించి తట్టుంపట్ల ప్రజలకు గౌరవ భావం లేకుండా చేయవద్దని అన్నారు.

కుమారి సూర్యదేవర ఇందిరాదేవి మాట్లాడుతూ గుంటూరు, కృష్ణాజిల్లాల స్థాయిలో మిగిలిన ఆంధ్ర జిల్లాలలోకూడా ఉధృతంగా ఉద్యమం కొనసాగిస్తుంటే ఏనాడో ప్రత్యేకఆంధ్ర వచ్చి తీరేదన్నారు.

కవులలో శ్రీమతి వేదుల ఇందిర, కుమారి అవ్వసాని సత్యవతి, డాక్టరు శ్రీమతి చుండ్రు హేమలత ప్రభృతులుకూడా సభలో ఉపన్యసిస్తూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర పోరాటంలో మహిళల బాధ్యతలను వివరించారు.

సభకు ముందు పెద్ద ఎత్తున ఊరేగింపు జరిగినది.

బోధ్ సమితిలో బావుల త్రవ్వకం

దుర్భిక్ష నివారణ చర్యల క్రింద పరిషత్తుచే అమలు

హైదరాబాద్, మార్చి11— బోధ్ ఎంబాయతీ సమితిలో దుర్భిక్ష నివారణ చర్యల క్రింద బావులు త్రవ్వే కార్యక్రమాన్ని జిల్లా పరిషత్తు చేపట్టింది.

ఇప్పటి వరకు 13 బావులు త్రవ్వారు.

ఈ విషయాన్ని బోధ్ సమితి సర్పంచ్ వ మా వేశంలో బి. డి. ఓ శ్రీ కొండయ్య తెలియజేస్తూ ఈ సమితిలో ఒక్క రిగ్గు మాత్రమే పని చేస్తున్నదని అదిచాలదని అన్నారు.

మరొక రిగ్గును సరఫరా చేయవలసిందిగా నిర్మల్‌లోని ఆగ్రో-ఇండస్ట్రీస్ కార్పొరేషన్ మేనేజర్‌ను కోరినట్లు ఆయన తెలిపారు.

సమితికి వున్న నెలకోటా 700 బస్తాల నియ్యం. ఇపుడు 650 కి తగ్గిందని కూడా ఆయన చెప్పారు.

నియ్యం కోటా తగ్గించడంవల్ల పేద ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నదని ఆయన అన్నారు.

Printed and Published by
K. L. N. Prasad at Andhra
Printers Ltd., Vijayawada-1
Editor :
Narla Venkateswara Rao

ఒరిస్సా కాంగ్రెస్‌కు కొత్త నాయకుడు

ఎనిమిది మంది ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 11— ఒరిస్సాలో పార్టీని ఎన్నికలకు సిద్ధంచేయడానికి కొత్త నాయకుని ఎన్నుకోవాలని కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులలోని కొందరు కోరారు.

వారు మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి సత్పతి పి. వి పి, మాజీఅధ్యక్షులు శ్రీ బ్రిజ్ మోహన్ మహంతిలను వ్యతిరేకించారు.

పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు జనమాలిదాసు, వనమాలి పట్నాయక్, చింతామణి పాణిగ్రహి, క్యామసుందర్ మహాపాత్రో, అచ్యుతపేథి, అనాదిదాస్, శ్రీమతి సరస్వతి ప్రధాన్, శ్రీనివాస్ మహంతి మొన్నవమావేళమై రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని గురించి చర్చించారు.

వారు త్వరలో ప్రధాని, కాంగ్రెసు అధ్యక్షునితో చర్చలు జరుపుతారు.

మరి ముగురు ఎం. పి. లుకూడా తమకు మద్దతు తెలిపినట్లు వారు చెప్పారు.

ఈ ఎనిమిదిమంది ఎం. పి. లు శ్రీమతి సత్పతి ఏర్పాటుచేసిన పార్టీ ఎం. పి. ల సమావేశానికి హాజరుకాలేదు.

సాలూరు నాల్గవ తరగతి ఉద్యోగుల సమ్మె కొనసాగింపు

సంఘం అధ్యక్షుని ప్రకటన

సాలూరు, మార్చి 11— సాలూరు నాల్గవతరగతి ఉద్యోగులు పనులకు హాజరైనట్లు వచ్చిన వార్త అసత్యమని, వారు సమ్మె కొనసాగిస్తున్నారని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ పి. కనకయ్య ఒక ప్రకటనలో ఎల్లడించారు.

నాల్గవ తరగతి ఉద్యోగులు అన్ని కార్యక్రమాలలో పాల్గొంటున్నారని ఆయన అన్నారు.

సాలూరులో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నవి. ధాన్యం, నియ్యం, దిబ్బ పనులుచేసి సమ్మె చేస్తున్న ఉద్యోగులకు ఇస్తున్నారు. ఋణాలు ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

నిర్ణయించిన తేదీలలో పోస్టాఫీస్, స్టేట్ బ్యాంకులవద్ద పికెటింగ్ జరుగుతున్నది.

మొన్న జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు సుందర సత్యనారాయణ, సిమ్మా జగన్నాథం, డాక్టర్ ప్రకాశరావు ఆంధ్ర శతపథి, కె. హరినాథ్, జి. వి. నరసింహారావు ప్రభృతులు ప్రసంగించారు.

సభకు శ్రీ జి. ముత్యాలనాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎ. సంతీవరావు అతిథులకు స్వాగతం చెప్పారు.

పచ్చల తాటిపర్రులో సి. పి. ఐ. సభ రద్దు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు, మార్చి 11— ఇతర రాష్ట్రాలతో టెలిఫోన్ సంబంధాలు చాల కాలంగా లేకపోవడంవలన తమలపాకు వ్యాపారం దెబ్బతిన్నది.

తమలపాకు వ్యాపారస్తులు చాల ఇబ్బందులకు గురి అవుతున్నారు.

పచ్చలతాటిపర్రులోని పబ్లిక్-పోస్టాఫీసు రికార్డు తగులబెట్టారనే ఆరోపణపై పొన్నూరు పోలీసులు శ్రీ దాసుబూరి రాధాకృష్ణమూర్తిని అరెస్టు చేశారు.

పచ్చల తాటిపర్రులో కమ్యూనిస్టుపార్టీ మొన్న ఏర్పాటుచేసిన సభను రద్దుచేసుకోవలసివచ్చింది.

ఈ సభ సందర్భంలో సి.ఆర్.పి లు కూడా పిలిపించారు. అయితే గ్రామంలో సాంఘిక బహిష్కరణను విధించారు.

గుంటూరు జిల్లాలో విద్యుత్ శక్తి సిబ్బంది నిన్న కోర్కెలదినం జరిపారు.

పశ్చిమ గోదావరి న్యాయవాద సంఘం కార్యదర్శి ప్రకటన

ఏలూరు, మార్చి 11— పశ్చిమ గోదావరి జిల్లా న్యాయవాద సంఘ సమాజ్య కార్యదర్శి శ్రీ పువ్వు రామారావు ఒక ప్రకటన చేస్తూ ఆంధ్రప్రదేశ్ సమైక్యత పేరిట, సమైక్యతావాదులు జరిపిస్తున్న సభలు, ఊరేగింపులు ఎవరికీ మోసగింపలేవని పేర్కొన్నారు.

ఇప్పటికయినా శ్రీమతి ఇందిరా గాంధీ తాను చేసిన పొరపాటును సరిదిదుకొని, రాష్ట్ర విభజన ప్రకటన చేయకపోతే మరికొన్ని ప్రాణాలు, ఆస్తులు నష్టపోవలసి వస్తుందని ఆంధ్ర ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు.

14 వరకు స్థానిక కళాశాల మూసివేత

గుడివాడ, మార్చి 11— స్థానిక ఎ.ఎన్.ఆర్. కళాశాలను వచ్చే 14 వ తేదీవరకు మూసివేసినట్టు కళాశాల పాలకవర్గం ప్రకటించింది.

కళాశాల అధ్యాపక వర్గం ప్రిన్సిపాల్ శ్రీ వై. వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై అధ్యాపకుల సంఘ నాయకుడు శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావును ప్రభుత్వం అరెస్టుచేయడాన్ని అండిస్తూ తీర్మానించారు.

పదవీ విరమణ చేస్తున్న నౌకాదళాధిపతి అడ్మిరల్ నందా కొత్త నౌకాదళాధిపతి అడ్మిరల్ ఎస్. ఎన్. కొహ్లీకి అధికారాన్ని అప్పగిస్తున్నప్పటి దృశ్యం

పాకిస్తాన్ యుద్ధ ఖైదీల విడుదల సమస్య

ప్రధాని ఇందిరా గాంధి వివరణ

న్యూఢిల్లీ, మార్చి11— పాకిస్తాన్ వైఖరిలో మార్పువున్నదని బంగ్లాదేశ్‌కు సూచనప్రాయంగా తెలిపినట్లయితే యుద్ధ ఖైదీల సమస్యను షేక్ ముజిబుర్ రహమాన్ అవరిష్కృతంగా వుంచేవారు కాదని ప్రధాని ఇందిరా గాంధి అన్నారు.

గార్డియన్ పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఈ అభిప్రాయం వ్యక్తపరిచారు. యుద్ధఖైదీల విషయంలో ప్రెసిడెంట్ భుట్టో సహృద్భావపూర్వకంగా ఎట్టి సూచన చేయలేదని ఆమె అన్నారు.

పాకిస్తాన్ రాజ్యాంగంలో ఇంకా బంగ్లాదేశ్‌ను గురించి ప్రస్తావించరని ఆమె అన్నారు.

షేక్ ముజిబుర్ రహమాన్ యిచ్చివుచ్చుకొనే ధోరణి గలవారని అన్నారు.

యుద్ధఖైదీల విడుదల విషయంలో ఇండియా, లేదా బంగ్లాదేశ్‌లు అవరోధంగా లేవని అన్నారు.

యుద్ధఖైదీల విడుదల సంప్రతింపులలో ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లు పాల్గొనాలని ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ మొన్న ఒక ప్రకటనలో పునరుద్ఘాటించింది.

బ్రిటన్‌లో బాంబు దాడుల భీతి

లండన్, మార్చి 11 — మొన్న బాంబు దాడి బెదిరింపులవల్ల లండన్ అంతటా భద్రతాచర్యలు కట్టుదిట్టం చేయగా, ఉత్తర ఇంగ్లాండ్ రాజకీయ పుష్పరికాలిని బ్రిటన్‌కు వ్యాప్తిచేసే ఎట్టి ప్రయత్నాన్నైనా ఎదుర్కొని త్రుంచివేయాలన్న ఆందోళన ఎక్కువ కాజొచ్చింది.

సెంట్రల్ లండన్‌లో బాంబుదాడులకు కారకులెవరో త్వరపడి నిర్ణయాలకు రావడానికి బ్రిటిష్ హోం మంత్రి రాబర్ట్‌కార్ సిద్ధంగా లేరు. అయితే బ్రిటిష్ రిపబ్లికన్ ఆర్మీవారు ఇందుకు బాధ్యులై వుండవచ్చునని పత్రికల వార్తలు తెలుపుతున్నాయి.

దావవగిరి, మార్చి11 — ఇక్కడ హెడ్ పోస్టాఫీసులో మొన్న ఉదయం15,000 రూపాయలు గల ఒక పంచి విచిత్రమైన పరిస్థితులలో గల్లంతు అయింది.

"జాతి పునర్నిర్మాణ కృషికి అంకితం"

బంగ్లా ప్రజలకు ప్రధాని షేక్ ముజిబ్ ఉద్బోధ

ఢాకా, మార్చి 11— జాతి పునర్నిర్మాణంలో పునరంకితులు కావలసిందిగా బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబ్ ప్రజలను ఉద్బోధించారు.

"దోపిడీకి అతీతమైన స్వేచ్ఛా సమాజాన్ని నిర్మించుకునేందుకు మనం కలసి కృషిచేద్దాం"అని ఆయన అన్నారు.

తమను అధికారంలోనికి తిరిగి పంపడం ద్వారా తమ పార్టీ అవామీలీగ్‌పై విశ్వాసం వుంచినందుకు, వీరోచితమైన బంగ్లా ప్రజలకు ఆయన ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయవాదం, సోషలిజం, ప్రజాస్వామ్యం, సెక్యులరిజం అన్న నాలుగు సూత్రాల ప్రాతిపదికపైగల దేశ విధానానికి మద్దతు ఇచ్చినందుకు కూడా ఆయన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

దుండగులచే పోలీసు హత్య

మధ్య కలకత్తాలో మరొక జవాన్‌కు గాయాలు

కలకత్తా, మార్చి 11— మొన్న ఇక్కడ కొత్తగా ప్రారంభమైన దౌర్జన్యకాండ సందర్భంగా కొంతమంది దుండగులు ఒక పోలీసు కానిస్టేబుల్‌ను హత్యచేశారు. మరి ఒక కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డాడని పోలీసు అధికారులు తెలియజేశారు.

నిందితులను పట్టుకోడానికి పోలీసు జాగిలాన్ని వెంటనే తీసుకువచ్చారుగాని, నిన్న సాయంత్రం వరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.

గాయపడిన కానిస్టేబుల్ పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్టు తెలుస్తున్నది.

మధ్య కలకత్తాలోని అనంద పాలిట్ రోడ్డులో ఎంటర్లీ పోలీస్ స్టేషన్‌కుచెందిన ఈ ఇద్దరు పోలీసు కానిస్టేబుల్స్ గస్తీ డ్యూటీలో వున్నారు. ఈ సందర్భంలో ఆరుగురు దుండగులు వారిపై హఠాత్తుగా దాడి చేశారు.

ఆ సంఘటన జరిగిన స్థలంలో రెండు చెప్పులు, ఒక కత్తి దొరికాయి.

ఆ దుండగులు సశస్త్రులైట్స్ అయినదీ కానిదీ పోలీసు వర్గాలు వెంటనే చెప్పలేక పోతున్నాయి. గత సంవత్సరం మార్చి నెలలో ఎన్నికలు జరిగిన తరువాత నగరంలో పోలీసులపై దాడి జరగడం ఇది మూడవ పర్యాయం.

"ప్రభుత్వ ఉద్యానవన శాఖను పరిశ్రమగా పరిగణించాలి"

హైకోర్టు ఉత్తర్వు

హైదరాబాద్, మార్చి 11— ప్రభుత్వ ఉద్యానవనాల శాఖను పరిశ్రమగా పరిగణించాలని, పారిశ్రామిక వివాదాల చట్టం అందులో పనిచేసే మాలీలకు వర్తిస్తుందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చింది.

ప్రభుత్వ ఉద్యానవనాల శాఖ పరిశ్రమ కాదని, పారిశ్రామిక వివాదాలచట్టం సెక్షన్ రెండులో నిర్వచించినట్టు మాలీలు, మజాన్‌లు పనివారు కాదని 1970 డిసెంబరు 16వ తేదీన ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు సవాలుచేస్తూ, ప్రభుత్వ ఉద్యానవనాల ఉద్యోగుల సంఘం పెట్టుకున్న రిట్ పిటిషన్‌పై హైకోర్టు పై తీర్పు ఇచ్చింది.

ఉద్యానవనాల శాఖ డైరెక్టరు యూనియన్ గుర్తింపును రద్దుచేశారు.

డైరెక్టరు ఉత్తర్వును హైకోర్టు త్రోసిపుచ్చుతూ, ఉద్యానవనాల శాఖను పరిశ్రమగానే పరిగణించాలని తీర్పుచెప్పింది.

బంగ్లా గుర్తింపుకు భుట్టో ప్రయత్నాలు

పాక్ అధికారవర్గాల వెల్లడి

రావల్పిండి, మార్చి 11— బంగ్లాదేశ్‌లో ఎన్నికలు పూర్తికావడంతో పాక్ అధ్యక్షుడు భుట్టో, ముజిబ్ ప్రభుత్వాన్ని గుర్తించేందుకు మద్దతుకోసం ప్రచారం చేసే విషయం పరిశీలిస్తున్నట్టు ప్రభుత్వవర్గాలు మొన్న పేర్కొన్నాయి.

ముజిబ్ ఘనవిజయంతో బెంగాలీలు పాకిస్తాన్‌తో తిరిగి కలిసే యోచన లేదని స్పష్టమైనట్టు ప్రతిపక్షాలు విశ్వసించవచ్చునని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

ఈ నిర్ణయం ఫలితాలు, ఇండియాలో 20వేల మందికి పైగావున్న పాక్ పౌరులు పోలీసులను విడుదల చేయడానికి షేక్ ముజిబ్‌కు అనుమతి విచ్చేందుకు సహాయి పడగలవని ప్రభుత్వవర్గాలు పేర్కొన్నాయి.

"అయితే మరి 70 వేలమంది మనవారి కులవిషయమే ఆత్యంత చెందారి" అని ఒక పాక్ ప్రభుత్వ సీనియర్ అధికారి అన్నారు.

బంగ్లా ఎన్నికలపై పాక్ ప్రభుత్వం అధికారికంగా ఎటి వ్యాఖ్యానం చేయలేదు.

కాని, బంగ్లాదేశ్ తన స్వంత మార్గంలోనే పయనించాలని కోరుకుంటున్నట్టు స్పష్టమైనదని ప్రభుత్వాధీనంలోని రేడియో వ్యాఖ్యానించింది.

యు.పి. అసెంబ్లీనుంచి ప్రతిపక్షాల వాకౌట్

బడ్జెట్ పత్రాలు ముందుగా పత్రికలకు విడుదల చేసినందుకు నిరసనగా

లక్నో, మార్చి 11— బడ్జెట్టు పత్రాలను ముందుగా పత్రికలకు విడుదల చేశారని ఆరోపించి, అందుకు నిరసనగా ఉత్తర ప్రదేశ్ విధాన్‌సభనుంచి కమ్యూనిస్టు ఎక్ సభ్యులు మినహా మిగిలిన మొత్తం ప్రతిపక్షసభ్యులు వాకౌట్ చేశారు.

పత్రికలకు ఆ పత్రాలు విడుదల బడ్జెట్టును వెల్లడించడంగా ప్రతిపక్ష సభ్యులు భావించారు.

"ప్రపంచం బ్యాంకి ఒత్తిడి చేయలేదు"

ఆహారధాన్యాల టోకు వ్యాపారపు స్వాధీనం విధానంపై ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 11— ఆహార ధాన్యాల టోకు వ్యాపారం ప్రభుత్వం స్వాధీనంచేసుకునే విధానానికి సంబంధించి ప్రపంచం బ్యాంకి నుంచి ఎట్టి ఒత్తిడి రాలేదని ఆర్థిక మంత్రి శ్రీ వై.బి. చవాన్ లోకసభలో మొన్న ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

శ్రీ వయలార్ రవి ప్రశ్నకు జవాబు చెబుతూ ప్రపంచం బ్యాంకి ఒత్తిడి తెచ్చిందని, వ్యవసాయ ఆర్థిక సహాయ సంస్థ ద్వారా "ఎంక్వయిరీ"లు జరిపిందని వచ్చిన వార్తలు నిరాధారమైనవని ఆయన వివరించారు.

ప్రపంచం బ్యాంకి ఇంతవరకు ఎట్టి "ఎంక్వయిరీ"లు జరపలేదని ఆయన చెప్పారు.

"వారు ఎట్టి "ఎంక్వయిరీ" జరపలేదు. జరిపినా మేము లక్ష్యపెట్టము"అని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు.

ప్రభుత్వ కిర్డయింపట్ల ప్రపంచం బ్యాంకి అందోళన వెలిబుచ్చిందా అని, ఆ విషయం వ్యవసాయ ఆర్థిక సహాయ సంస్థ చెయిర్మన్ ద్వారా తెలియజేశారా అని శ్రీ రవి అడిగారు.

ప్రపంచం బ్యాంకి ఆర్థిక సహాయ సంస్థ చెయిర్మన్ హామీఇచ్చినట్టు వచ్చిన వార్త నిజంకాదని శ్రీ చవాన్ అన్నారు.

"విధానాలు రూపొందించడం మన స్వంత వ్యవహారం. ఇందులో జోక్యం చేసుకునే అధికారం ప్రపంచం బ్యాంకికి లేదు" అని ఆయన అన్నారు.

అయితే ప్రపంచం బ్యాంకి, వ్యవస్థకు సంబంధించిన మార్పులను గురించి, పెట్టుబడి ఎద్దతిని గురించి మాత్రం "ఎంక్వయిరీ" చేశారని ఆయన అన్నారు.

ఉరిశిక్ష రద్దు బిల్లు

లోకసభలో అసంపూర్తి చర్చ

న్యూఢిల్లీ, మార్చి 11— దేశంలో ఉరిశిక్షలను రద్దుచేసే సమస్యపై లోకసభలో నిన్న విభిన్నఅభిప్రాయాలను సభ్యులు వెలిబుచ్చారు. కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. కె. సంఘి ఉరిశిక్షను రద్దుచేయాలని ప్రతిపాదించిన బిల్లుపై చర్చ సందర్భంలో ఈ అభిప్రాయాలను వెలిబుచ్చారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ పి. జి. మవలంకార్, కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బి. కె. దాస్, చౌదరి బిల్లును సమర్థించగా, మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. సిద్దయ్య, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ తేజ్‌సింగ్ బిల్లును వ్యతిరేకించారు.

ప్రజాభిప్రాయానికి బిల్లును పంపించాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎం. సి. దాగా చేసిన సూచనను మరొక కాంగ్రెసుసభ్యుడు పండిట్ డి. ఎన్. తివారి సమర్థించారు.

చర్చ పూర్తి కాలేదు. హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ రాజే దివాన్ మీద్దా మాట్లాడుతూ ప్రారంభించగానే సభవాయిదా మరొక సమస్యను చర్చకు తీసుకొన్నారు.

పొగాకు కొనుగోలు మాత్రమే మా లక్ష్యమైనప్పుడు

పొగాకు కొనటం, అమ్మటం మా వ్యాపారం. కాని కొత్త ప్రదేశాలను పొగాకు పంట క్రిందకు తీసుకురావటానికి సహాయపడ్డాము. దేనికి?

పొగాకు పరిశ్రమ అభివృద్ధికోసమై చేసిన దీర్ఘకాల పథకాలు అమలుపర్చుటకోసం.

భవిష్యత్తును గూర్చి ఆలోచించటం మా ప్రధాన కర్తవ్యంగా భావిస్తాము. నాగార్జునసాగర్ ఆనకట్టవలన ఆంధ్ర ప్రదేశ్‌లో పొగాకు పండిస్తున్న భూములలో కొంత భాగం యిక నీరుపెట్టి పండించే ఆహార ధాన్యాల పరము అవుతుంది.

ఈ లోటును పూర్తి చేయటానికి పొగాకు పండించే యితర ప్రదేశాలను అన్వేషించాలి. విదేశీయ కాతాదారుల అభిరుచులలో యీ లోపల వచ్చిన మార్పుల దృష్ట్యా, వేరే రకమైన భూములలోను, వాతావరణ పరిస్థితులలోను పొగాకు పండించవలసి వస్తుంది.

కొత్త ప్రదేశాలలో విస్తరణ చేస్తూ, సరికొత్త వ్యవసాయిక పద్ధతులను యీ పొగాకు పండించటకై ప్రవేశపెట్టాలి. రైతులకు కొత్తదైన యీ పంటను పండించటం కోసం శిక్షణ యివ్వవలసి ఉంటుంది. ఈ ఎత్తులో జరిగే అభివృద్ధి పథకం కోసం ఎంతో మంది కర్మచారులు కావాలి. వీరు, హన్నూరులో మేము నిర్వహించే విద్యాలయములో తయారౌతారు. మేము యిప్పటిదాకా సాధించినది ఏమిటి? ఆంధ్ర ప్రదేశ్‌లోని తూర్పు, పశ్చిమ గోదావరి, కర్నూలు జిల్లాలలోను, మైసూరులో కొన్ని ప్రాంతములలోను సాధించగలిగినవి గణనీయమైనవి. ఎగుమతి చేయబడు రెండు రకాలు—ఫ్లూ క్యూర్డ్ వర్జీనియా పొగాకు, బైటు బర్లీ, మరియు నాటు పొగాకు మేము అభివృద్ధి చేసిన రకాలలో ఉన్నాయి. సమస్యలను మొదలంట పరిశోధించువారు ఒకరు కావాలి మరి.

కొత్త ప్రదేశాలలో పొగాకు పండించటానికి మేము ఎందుకు ప్రోత్సహిస్తున్నాము?

ఐ ఎల్ టి డి

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

ఐ ఎల్ టి డి — పొగాకు శాస్త్రీయ వ్యవసాయిక పద్ధతులకు మూలాధారము.

U-IL-C-9 TEL